## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:27 | బుధవారం ,ఆగస్ట్ 20, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




“అమెరికా ద్వంద్వ వైఖరి బయటపడింది. మేము పోటీపడుతున్న ప్రతి రంగంలో వారు అడ్డుపుల్లలు వేస్తున్నారు” అని భారత వాణిజ్య మంత్రి పేర్కొన్నారు. ఈ ఆరోపణ ఇప్పటిది కాదు. దాదాపు 35 ఏళ్ల క్రితం నాటి రాజీవ్ గాంధీ ప్రభుత్వంలోని వాణిజ్య మంత్రి దినేష్ సింగ్ చేసిన ప్రకటన. 1989లో భారత్‌పై అమెరికా ప్రభుత్వం ‘సూపర్ 301’ చర్యలపై స్పందన..!

# “ఇది వ్యాపారం”

## అమెరికా గురి ఒకరిపై.. గుచ్చుకొనేది ఇంకొకరికి..!

ఇప్పటి చైనా వలే 1980ల చివర్లో అమెరికా ఆర్థిక వ్యవస్థతో జపాన్ తీవ్ర స్థాయిలో పోటీపడింది. దానిని లక్ష్యంగా చేసుకొని అమెరికా చేపట్టిన చర్యలకు చివర్లో భారత్ బాధిత దేశంగా మారింది. ఇక 2025లో చైనాను టార్గెట్ చేసుకొని ట్రంప్ సర్కారు వాణిజ్య యుద్ధం మొదలుపెట్టింది. వాషింగ్టన్ నుంచి తయారీ రంగాన్ని బీజింగ్ లాగేసుకోవడంతోనే ఈ చర్యలు అని పేర్కొనడం అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు అగ్రరాజ్యం అసలు విషయాన్ని పక్కనపెట్టి భారత్‌పై చర్యలకు నడుం బిగించడం విడ్డూరంగా ఉంది. భారీగా వాణిజ్య మిగులు సాధించిన చైనాకు మినహాయింపులు ఇస్తూ.. భారత్‌తో వాణిజ్య చర్చలను నిలిపివేసింది. నవంబర్ 10 వరకు బీజింగ్‌కు పన్నుల నుంచి ఊరట కల్పించింది. చైనాపై ఆంక్షలు విధిస్తే అంతర్జాతీయ చమురు రేట్లు పెరుగుతాయంటూ అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొనడం మరీ విడ్డూరంగా ఉంది. అమెరికా చర్యలపై ఆ దేశ మాజీ ఎన్ఎస్ఏ జాన్ బోల్టన్ స్పందిస్తూ “చైనా విషయంలో ఉదారంగా ఉండటం.. భారత్‌పై కఠిన వైఖరిని ట్రంప్ అవలంభిస్తున్నారు. రష్యా, చైనా నుంచి భారత్‌ను దూరం చేయడానికి ఏళ్ల తరబడి అమెరికన్లు పడిన శ్రమ వృథాగా మారింది” అని వ్యాఖ్యానించారు.

### భారత్ సంబంధాలను నాడు దెబ్బతీసిన సూపర్ 301?

1980ల్లో జపాన్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. దీనికి వాణిజ్యంలో అమెరికా ప్రధాన ప్రత్యర్థి. టెక్నాలజీ విషయంలో రెండు దేశాలు సహకరించుకొంటున్నా.. వాణిజ్యం విషయంలో మాత్రం విపరీతమైన పోటీ ఉండేది. అమెరికాతో వాణిజ్యంలో జపాన్‌కు బిలియన్ల కొద్దీ మిగులు ఉండేది. అప్పట్లో అమెరికా పత్రికలు దీనిని తరచూ ఎద్దేవా చేసేవి.

### అమెరికాలో 6,000 మందికి విద్యార్థి వీసాలు రద్దు..!

1981లో రోనాల్డ్ రీగన్ అధ్యక్షుడిగా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టాక.. వాణిజ్య లోటు తగ్గించుకోవడానికి జపాన్ ఆర్థిక వ్యవస్థను తెరవాలని అమెరికా ఒత్తిడి తీసుకురావడం మొదలుపెట్టింది.

పేజీ 2లో ▶

# ఉప రాష్ట్రపతి ఎన్నిక..

## ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు, కేసీఆర్ సహకరించాలి: రేవంత్‌రెడ్డి



2లో


# పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే: సీఎం చంద్రబాబు

## పీ4.. సమాజానికి తిరిగి ఇవ్వాలనే ‘గివ్ బ్యాక్’ సిద్ధాంతం

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళగిరిలో పేదరిక నిర్మూలనకు ఉద్దేశించిన పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- “బంగారు కుటుంబాలు – మార్గదర్శులతో” అనే ముఖాముఖిలో ఆయన పాల్గొన్నారు.
- పీ4 కింద 13 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించారు.
- 1.40 లక్షల మంది పారిశ్రామికవేత్తలు, ప్రవాసాంధ్రులు మార్గదర్శులుగా ముందుకు వచ్చారు.




- కృష్ణా జిల్లాకు చెందిన పావని అనే యువతికి హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించడం వల్ల ఆమె ఆనంద భాష్పాలు కురిపించారు. పేజీ 2లో ▶



## నందమూరి పద్మజ భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళి

మిగతాది 2లో





2లో

## అమరావతిలో 650 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయండి

## క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎమ్మెల్యే అయినా కఠిన చర్యలు తప్పవ్: పల్లా శ్రీనివాసరావు



2లో ▶

## తీరం దాటిన వాయుగుండం..

### ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు



2లో ▶

# తీరం దాటిన వాయుగుండం..

## ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం: వాయవ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పాడిన వాయుగుండం తీరం దాటింది. ఒడిశాలోని గోపాల్‌పూర్‌కి సమీపంలో తీరం దాటినట్లు విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గడిచిన ఆరు గంటల్లో 7కి.మీ వేగంతో వాయుగుండం కదిలినట్లు అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 35-45 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశమున్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నిక..

## ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు, కేసీఆర్ సహకరించాలి: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**ఇండియా కూటమి నేతలు చెబితే.. కేసీఆర్‌ను కలుస్తా**

మీడియాతో ఇష్టాగోష్ఠి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థి గెలుపుకోసం మాజీ సీఎం కేసీఆర్‌ను కలుస్తారా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు తనదైన శైలిలో సీఎం సమాధానం ఇచ్చారు. "ఇండియా కూటమి నేతలు చెబితే కేసీఆర్‌ను కలుస్తా. ఆయన ఆస్పత్రిలో ఉన్నప్పుడు నేనే వెళ్లి కలిశాను. కానీ, ప్రస్తుతం అపాయింట్‌మెంట్ ఇస్తారో.. లేదో తెలియదు. పార్టీలకు అతీతంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. ఆత్మప్రభోదానుసారం ఓట్లు వేయాలని అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నా" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు, కేసీఆర్ సహకరించాలి: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డివిమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**ఇండియా కూటమి నేతలు చెబితే.. కేసీఆర్‌ను కలుస్తా**

మీడియాతో ఇష్టాగోష్ఠి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థి గెలుపుకోసం మాజీ సీఎం కేసీఆర్‌ను కలుస్తారా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు తనదైన శైలిలో సీఎం సమాధానం ఇచ్చారు. "ఇండియా కూటమి నేతలు చెబితే కేసీఆర్‌ను కలుస్తా. ఆయన ఆస్పత్రిలో ఉన్నప్పుడు నేనే వెళ్లి కలిశాను. కానీ, ప్రస్తుతం అపాయింట్‌మెంట్ ఇస్తారో.. లేదో తెలియదు. పార్టీలకు అతీతంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. ఆత్మప్రభోదానుసారం ఓట్లు వేయాలని అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నా" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# 'ఇది దురాచారం'

మొదటిపేజీ తరువాయి

కానీ, 1988లో జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్ హయంలో కఠిన చర్యలు చేపట్టింది. ఆ దేశం ఓమ్ని బస్ ట్రేడ్ అండ్ కాంపిటేటీవ్‌నెస్ యాక్ట్, 1974 అమెరికా ట్రేడ్ యాక్ట్ సెక్షన్ 301 సవరణలను తీసుకొచ్చింది. అసమంజస వాణిజ్య విధానాలు చేస్తున్న దేశాలను గుర్తించి వాణిజ్య ఆంక్షలు విధించింది. సెక్షన్ 301ను 'సూపర్ 301'గా పిలవడం మొదలుపెట్టారు. మొదట్లో జపాన్ దీని లక్ష్యంగా మారింది. అప్పట్లో పారిశ్రామిక వేత్త అయిన డొనాల్డ్ ట్రంప్ కూడా జపాన్ అమెరికన్ల రక్తం పీల్చేస్తోందని విమర్శించినట్లు 2019లో సీఎన్ఎన్ పేర్కొంది.

**ఆ తర్వాత భారత్‌పై గురిపెట్టి..**

1989 మే నెలలో సూపర్ 301 దేశాల జాబితాను అమెరికా విడుదల చేసింది. దీనిలోని 8 దేశాల్లో జపాన్, బ్రెజిల్, భారత్ ఉన్నాయి. అప్పట్లో అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్‌కు కేవలం 690 మిలియన్ డాలర్లు మాత్రమే మిగిలేవి. ఇక జపాన్‌కు బిలియన్ల డాలర్ల లబ్ధి ఉండేది. ఆ తర్వాత రాజీవ్ ప్రభుత్వం అధికారం కోల్పోయి వీపీ సింగ్ ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఆయన కూడా రాజీవ్ వలే అమెరికా ఒత్తిడికి తలొగ్గలేదు. భారత్‌కు అత్యాధునిక టెక్నాలజీ రాకుండా, ఎగుమతులను నిలిపివేయడంతో వాణిజ్య యుద్ధానికి తెరతీసింది. భారత్ బీమా రంగంలోకి అమెరికా కంపెనీలకు అనుమతి, సినీరంగం, హోం వీడియోస్ మార్కెట్లో అవకాశాలు, అగ్రరాజ్య కంపెనీలు ఇక్కడ సంస్థల్లో 50శాతం కంటే వాటాలను కొనుగోలు చేయడానికి అవకాశం వంటివి కీలక డిమాండ్లుగా ఉన్నాయి. భారత్ మాత్రం చాలా సహనంగా ఓపిక పట్టింది.

**పరిస్థితి ఎలా మారిందంటే..**

అమెరికాలోని ఓ చట్టం కారణంగా భారత్‌పై ఆంక్షల్లో జాప్యం జరిగింది. అప్పట్లో ఏ దేశంపైన అయినా చర్యలు చేపట్టాలంటే యూఎస్‌టీఆర్ దర్యాప్తు చేపట్టి.. సదరు దేశం వల్ల అమెరికా కంపెనీలు ఎంత నష్టపోతున్నాయో గుర్తించాలి. దీని వల్ల కొంత జాప్యం చోటు చేసుకొంది. 1990 ఏప్రిల్‌లో చర్చల కారణంగా సూపర్ 301 జాబితా నుంచి జపాన్, బ్రెజిల్‌ను తప్పించారు. భారత్ మాత్రం కొంతకాలం కొనసాగింది. అయితే భారత్‌పై చర్యలు మాత్రం తీసుకోలేదు. ఆ తర్వాత పీవీ నరసింహారావు ప్రభుత్వం భారతలో ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చింది. దీంతో మన మార్కెట్లు తెరుచుకోవడంతో భారత్ తప్పించుకొంది.

అమెరికా హఠాత్తుగా సంబంధం లేని దేశాలపై చర్యలకు తెగబడుతుందనడానికి సూపర్ 301 ఓ బలమైన ఉదాహరణగా నిలిచింది. నాడు జపాన్ కోసం నేడు చైనా కోసం మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో చివరికి భారత్ లక్ష్యంగా మారింది.

# పీ4 కింద దత్తత..

## స్వచ్ఛందమే: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని కోరారు. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.



అమరావతి, : పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ(మంగళవారం) ప్రారంభించారు. పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుంబాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇవాళ పీ4 పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని తెలిపారు సీఎం చంద్రబాబు.

**అండగా ఉండాలి..**

పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటుంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటుంబాలను టార్గెట్‌గా పెట్టుకున్నామని... ఇది మానవతా దృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

# అమరావతిలో 650 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయండి

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: కేంద్ర క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో తెదేపా ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, సానా సతీష్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయల కల్పన, అభివృద్ధికి తొడ్పాటునందించాలని కోరారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను కేంద్రమంత్రికి అందించారు. రాష్ట్రంలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఎన్‌సీఓఈ) ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియా పథకం కింద కొనసాగుతున్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి గ్రాంట్ విడుదల చేయాలని కోరారు. క్రీడా మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఉన్న వాటిని అప్‌గ్రేడ్ చేసేందుకు అనుమతివ్వాలన్నారు. ప్రతి జిల్లాలో అదనపు ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయడంతో పాటు, రాయలసీమ ప్రాంతంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అందజేసినట్టు తెలిపారు.

ఏపీలో కార్మిక శాఖ తరపున ఆరోగ్య మౌలిక వసతుల కల్పనకు సహకారం అందించాలన్నారు. అమరావతిలో 650 పడకల ఆసుపత్రితో మెడికల్ కాలేజీ, పల్నాడు, గుంటూరు, శ్రీసిటీల్లో 100 పడకల ఆసుపత్రులు, కర్నూలులో 30 పడకల ఆసుపత్రిని ఈఎస్ఐ ద్వారా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. భీమవరం, ఒంగోలు, కడప, అనంతపురం, చిత్తూరు, ఏలూరు, హిందూపురంలో 30 పడకల ఈఎస్ఐ ఆసుపత్రులతో పాటు, రాష్ట్రం అంతటా కొత్తగా 30 ఈఎస్ఐ డిస్పెన్సరీల స్థాపనకు దృష్టిసారించాలన్నారు. కాకినాడ ఈఎస్ఐ ఆసుపత్రిలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన అన్ని అనుమతులు వెంటనే మంజూరు చేయాలని తెదేపా ఎంపీలు కోరారు.

# క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎమ్మెల్యే అయినా కఠిన చర్యలు తప్పవ్: పల్లా శ్రీనివాసరావు

మొదటిపేజీ తరువాయి



అమరావతి: గాడి తప్పిన ఎమ్మెల్యేల చర్యలను తెదేపా చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. అనంతపురం అర్బన్ తెదేపాలో వర్గపోరు నేపథ్యంలో మీడియాతో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎమ్మెల్యే అయినా.. ఇంకొకరైనా పార్టీ ఉపేక్షించదన్నారు. కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనకడుగు వేయబోమని పల్లా శ్రీనివాసరావు హెచ్చరించారు. "ఎమ్మెల్యేల వ్యవహార శైలిని సీఎం చంద్రబాబు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. పార్టీకి నష్టం కలిగించేవిధంగా ఉంటే ఎందుకు ఉపేక్షించాలి? కొన్ని సందర్భాల్లో ఫేక్ వీడియోలతో ఎమ్మెల్యేలపై కుట్ర జరుగుతోంది. ఇలాంటి వ్యవహారాల నేపథ్యంలో వారు కూడా అప్రమత్తంగా ఉండాలి" అని పల్లా శ్రీనివాసరావు అన్నారు. అనంతపురం అర్బన్ తెదేపా గ్రూపు రాజకీయాలపై అధిష్ఠానం దృష్టిసారించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వైఖరిపై సీఎం చంద్రబాబు ఇప్పటికే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి మధ్య కొనసాగుతున్న పంచాయితీ తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వద్దకు చేరింది. ఇరువర్గాల నుంచి వివరణ తీసుకుని అధిష్ఠానానికి నివేదిస్తామని ఆయన తెలిపారు.

# నందమూరి పద్మజ భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నందమూరి పద్మజ భౌతికకాయానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఎన్టీఆర్ పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ అనారోగ్యంతో బాధపడుతూ ఇవాళ ఉదయం కన్నుమూశారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని జయకృష్ణ నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు.. పద్మజ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

"మా పెళ్లి విషయంలో జయకృష్ణ, పద్మజ పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకున్నారు. ఇంట్లో అందరూ యంగ్‌స్టర్స్‌గా ఉంటే మా అత్తగారి తర్వాత ఆవిడే కుటుంబ పెద్దగా అందరితో కలుపుగోలుగా ఉండేవారు. అనారోగ్యంతో ఆమె మృతి చెందడం చాలా బాధేస్తోంది. అందరికంటే జయకృష్ణ గారికి తీరని లోటు. ఎన్టీఆర్ కుటుంబంలో మొదట నాకు పరిచయం జయకృష్ణగారితోనే. నేను సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పుడు.. ఎగ్జిబిటర్‌గా ఆయన నా దగ్గరికి వచ్చే వారు. ఆ తర్వాత ఎన్టీఆర్ గారిని కలవడం.. అవన్నీ జరిగాయి. అన్ని విషయాలు ముందుండి ఆలోచించింది జయకృష్ణే. ఆయన కుటుంబానికి అందరం అండగా ఉంటాం" అని చంద్రబాబు తెలిపారు. పద్మజ.. దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు సోదరి.

# ఓర్వలేకే రాజధానిపై వైకాపా దుష్ప్రచారం:

అమరావతి: ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపా నేతల్లో మార్పు రాలేదని ఏపీ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు.

"అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలి.

ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు పరిశీలిస్తాం. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధం. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసు" అని హోం మంత్రి అన్నారు.

# పురవీధుల గుండా శ్రీకృష్ణుని పల్లకి ఊరేగింపు కార్యక్రమం.

- ఘనంగా శ్రీకృష్ణ పల్లకి శోభాయాత్ర సేవ లక్షట్ పేట్ శాఖ ఆధ్వర్యంలో.

**జనసముద్రం న్యూస్ 20 ఆగస్ట్ 2025 ఎల్కతుర్తి మండలం.**



ఎల్కతుర్తి మండల ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ, త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక లక్షట్ పేట్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమినీ పురస్కరించుకొని ప్రతిమను 16 వ తేదీన బోడగుట్టపల్లి గ్రామం నాగిరెడ్డి గృహం వద్ద ప్రతిమ కొలువు చేసి నిత్య పూజలు జరిపి 3వ రోజు 18వ తేదీ ఊరేగింపు చేయడం జరిగింది. 3వ రోజు సోమవారం శ్రీ కృష్ణ ప్రతిమను ఊరేగింపు ప్రతిమ ఉన్న కొలువు ప్రాంగణం నుండి బోడగుట్టపల్లి పురవీధుల్లో తిరిగి నాగిరెడ్డి గృహం వద్దకు పల్లకి సేవ చేసి ప్రతిమ కొలువు తీరే ప్రాంగణం వరకు శ్రీ కృష్ణ ప్రతిమను మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 వరకు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా చేయడం జరిగింది. ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ చేసి శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది . భగవద్గీత శ్లోకల ఉచ్చారణ తో భక్తులు పరవశించి ఊరేగింపు కార్యక్రమంలో చాలా ఇష్టంగా పాల్గొని మా అదృష్టమని తెలియజేశారు గ్రామ ప్రజలు భక్తులు తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమిలోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం మోక్షము నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా శ్రీకృష్ణ పక్షంలో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీకృష్ణుడు జన్మించడం శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానమును ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు అమావాస్యలో చీకటికి పోతాడు అంటే జన్మలోకి వెళ్తాడు అని అర్థం అందుకే శ్రీకృష్ణుడు పౌర్ణమి అమావాస్యలకి మధ్యలో ఉన్న అష్టమినే ఎంచుకొని జగద్గురువుగా పుట్టడం జరిగింది జ్ఞాన అజ్ఞానములకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని జ్ఞానం నేర్చుకోవాలని ఈ సందర్భంగా లక్షట్ పేట్ శాఖ అధ్యక్షులు రావణ్ రాజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక లక్షట్ పేట్ కమిటీ అధ్యక్షులు రసబత్తుల రాజు, ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి హుజురాబాద్ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి సభ్యులు మంచి మంచిర్యాల రాజు, నాగిరెడ్డి, చెన్న రెడ్డి, రాజు, మధు, రాజు రవి, నవీన్రాజు, నాగమణి, లావణ్య, సునీత, రవళి, రిషికా, దీప్తి, స్వాతి, సిద్ధూ, శిల్పా, ఉమ్మమ్మ, ఆదిరెడ్డి, స్రవంతి, రాకేష్ , మోక్షజ్ఞ, ఋషి, సంతోష్, రిపోర్టర్ శ్రీరామోజు సతీష్ చారి, రిపోర్టర్ కందుకూరి మహేష్ చారి, భక్తులు గ్రామస్తులు తదితరులు ఊరు ఎరిగింపు కార్యక్రమములో పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటాం.

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 నల్గొండ జిల్లా. దేవరకొండ**



దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెండ్లిపాకల కెనాల్ లో ముంపునకు గురవుతున్న రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పెండ్లిపాకల కెనాల్ ద్వారా భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రైతుల కళ్లల్లో ఆనందం చూసేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు. భవిష్యత్ తరాలకు ఈ ప్రాజెక్టు మార్గదర్శకంగా నిలుస్తుందని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మీ ప్రతి కష్టాన్ని నా కష్టంగా భావించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లీలా గారు, ఇరిగేషన్. ఈ ఈ నెహ్రూ, పి ఏ సిఎస్. చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బుజ్జి లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలి.

**జనసముద్రం న్యూస్ మధిర:**




పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగం రోజురోజుకు పెరిగిపోతుందని వీటి నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది అని హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు కోట వెంకట్ అన్నారు. మంగళవారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎక్కడ నిబంధనల ప్రకారం వీటి వినియోగం జరగడంలేదని ప్రభుత్వం చేసిన చట్టం కాగితాలకే పరిమితం అయ్యిందని కూడా చెప్పవచ్చునని, అప్పుడప్పుడు ఈ నిషేధ చట్టాన్ని గుర్తు చేస్తూ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు “నామ్కే వాస్తు”గా తోపుడు బండ్లపై పూలు మిఠాయిలు చిల్లర అంగళ్లు చిన్నచిన్న వ్యాపారులపై జరిమానాలు నమోదు చేస్తుంటారని అన్నారు. అధికారులలో కూడా నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, ఉత్పత్తి చేస్తున్న కంపెనీలను వదిలేసి చిన్న వ్యాపారులపై జరిమానాలు, కేసులు నమోదు చేస్తూ ఉండడం అధికారులకు వ్యాపారులకు మధ్య వాగ్వివాదాలు జరుగుతూ ఉంటాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ ను ఉత్పత్తి చేసే కంపెనీలపై ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారన్న విషయం, అవగాహన కలిగిన ప్రజలు బహిరంగ, రహస్యంగా చర్చించు కుంటున్నారని అన్నారు.

# వేపలగడ్డ పాఠశాలకు ప్రింటర్ ముద్రించే యంత్రాన్ని తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా విద్యార్థులకు అందించిన కొప్పుల శ్రీనివాసరెడ్డి

**జనసముద్రం న్యూస్ ఆగస్ట్:19 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**





సుజాతనగర్ మండలం వేపల గడ్డ ప్రాథమిక పాఠశాలలో గ్రామ నివాసి శ్రీనివాస్ రెడ్డి వారి తల్లిదండ్రులు పోలిరెడ్డి సామ్రాజ్యలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం గా ప్రింటర్ ముద్రించే యంత్రాన్ని జిరాక్స్ మిషను పాఠశాలకు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వారు చదువుకున్న పాఠశాలకు ఉడత భక్తి గా సాయం చేయడం తమకు సంతోషంగా ఉందని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉండాలని వారు అన్నారు అలాగే గ్రామ పెద్దలు మాట్లాడుతూ మంచి చేసిన వారికి ఎప్పుడు మంచే జరుగుతుందని పిల్లలు దేవుని ప్రతిరూపాలని గ్రామాలలో బడులు గుడులు కావలసిన మౌలిక వసతులు అందించడం వల్ల జ్ఞానం అలాగే భక్తి పెరుగుతాయని చెడు మార్గాలకు వెళ్లకుండా విద్యార్థులు మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకుంటారని ఇదే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులే ఈ రోజున ఉన్నత శిఖరాల్లో ఉన్నారని వారు అన్నారు అలాగే ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రంగుల పేపర్లతో పిల్లలకు తెలియజేయడానికి వారికి కొత్త విషయాలు నేర్పించడానికి ఉపయోగపడతాయని అన్నారు అనంతరం పిల్లలకు స్వీట్స్ బిస్కెట్స్ అందించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి శేఖర్ ఉపాధ్యాయుడు బి గోర్య కందుల సుధాకర్ రెడ్డి కుందూరు వెంకటరెడ్డి మెల్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి కొప్పుల రాజశేఖర్ రెడ్డి నడికట్టు రాజశేఖర్ రెడ్డి అన్నపురెడ్డి శ్యాంసుందర్ రెడ్డి బచ్చల కూర శీను స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలసినరావులపల్లి మానె.

- భద్రాచలం పర్యటనకు రావాలని కేటీఆర్ నుకోరిన బిఆర్ఎస్ లీడర్స్

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 19 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం.**





మాజీ మంత్రివర్యులు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను హైదరాబాద్ వారి నివాసంలో, భద్రాచలం డివిజన్ బిఆర్ఎస్ నేతలు రావులపల్లి రాంప్రసాద్. మానె.రామకృష్ణ శ్రీ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలి సారు. భద్రాచలం నియోజకవ ర్గంలో వస్తున్న వర్షాలు మరియు వరదల గురించి తెలియజేశారు. భద్రాచలం పర్యటనకు రావాల్సిందిగా కేటీఆర్ ను కోరారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి కూడా చర్చించినట్లుతెలుస్తోం ది. త్వరలో భద్రాచలం పర్యటనకు రావడానికి తన అంగీకారాన్ని రావులపల్లి, మానె కేటీఆర్ తెలిపారని సమాచారం.

# కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది “ఫోటో”

- ఎం.జె.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి.సుజాఉద్దీన్

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.19) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**



ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజున మైనార్టీస్ జర్నలిస్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ నందు కమిటీ జిల్లా అధ్యక్షుడు సుజాఉద్దీన్ అధ్యక్షతన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుజావుద్దీన్ మాట్లాడుతూ మనం చెప్పలేని ఎన్నో భావాలను ఒక్క ఫోటో చెబుతుందని ఫోటో అనేది జీవిత సత్యాలను కళ్ళకు కడుతుందని,ఒక్క ఫోటో అందరిలో చలనం తెస్తుందని అన్నారు. కరిగేకాలంలో చెదరని మధురస్మృతులకు ప్రతిబింబాలు ఫోటోలు అని,ప్రతి ముఖ్య సన్నివేశాన్ని కెమెరాలో బంధించి, జీవతకాలం వాటిని పదిలంగా దాచుకుని,అలనాటి జ్ఞాపకాల్ని మళ్ళీ మళ్ళీ తనివితీరా వీక్షించుకునే అవకాశాన్ని తీపిగుర్తులను ఇచ్చేది ఫోటో గ్రఫీ అని అన్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఫోటోగ్రాఫర్లుగా కొనసాగుతున్న,కృపా నగరం ఫణిందర్,యామల అప్పల్ రెడ్డి,వల్లంశెట్టి సతీష్,ఎండి. అఫ్జల్,జోగు సతీష్ లను శాలువా మెమెంటుతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీస్ జర్నలిస్ట్ ఫ్రంట్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ శేక్.హమీద్ పాష,గౌరవ సలహాదారులు ఇబ్రహీం బియబాని, ఉపాధ్యక్షుడు మత్యాస్,కోశాధికారి బైరపాక సిరిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి షానూర్ బాబా, సహాయ కార్యదర్శి రషీద్,సభ్యులు ఫసిఉద్దీన్, కల్బ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా సురేఖ జన్మదిన వేడుకలు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు19**



ఇల్లందకుంటలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రం లో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం లో అర్చన, పూజ కార్యక్రమాలు చేసిన తర్వాత కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ మాట్లాడుతు మంత్రి కొండాసురేఖ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజా పాలనలో ప్రజలకు సేవ చేసేభాగ్యం కల్పించాలని ఆ దేవుణ్ణి కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, పజిల్ రెహమాన్, రమేష్, తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, సతీష్, లింగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల,మేకల సహకార సంఘంలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి.

- (సొసైటీల) ఎన్నికలు గడువు దాటిపోయి సంవత్సరాలు గడిచిపోయాయి.
- మీడియా సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్.

**జనసముద్రం న్యూస్ 20 ఆగస్ట్ 2025 ఎల్కతుర్తి మండలం.**



ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ బిజెపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ గొల్ల కురుమలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొల్లకురుమలకు రెండు లక్షల రూపాయలతో గొర్రెల కొనుగోలుకు నగదు బదిలీ చేస్తామని హామీని ఇచ్చారని,సొసైటీ సభ్యులు ప్రమాదవశాత్తు చనిపోతే ఆరు లక్షల రూపాయల నష్టపరిహారం ఇస్తామని హామీలు ఇచ్చి 20 నెలలు గడుస్తున్నప్పటికీ, ప్రభుత్వంలో ఏ ఎలాంటి స్పందన లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని గ్రామాలలో గొర్రెలు,మేకల పెంపకం దార్ల సహకార సంఘాల (సొసైటీల) ఎన్నికలు గడువు దాటిపోయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. దానివలన గ్రామ సొసైటీలు కుంటుపడుతున్నాయని, వెంటనే గ్రామ సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఉన్న సభ్యత్వాలు కాకుండా నూతనంగా సభ్యత్వాల సేకరణ కూడా చేయాలని తద్వారా గొర్ల కాపరుల సహకార సంఘాలు అభివృద్ధి చేస్తేనే గ్రామాలలో పశు సంపద పెరిగే అవకాశం ఉందని,జీవాలకు సరిపోను నట్టల మందులు, ఇతర వ్యాక్సిన్లకు సరిపోను నిధులు కేటాయించాలని వారు అన్నారు. గొర్రెల పెంపకం దారులకు ఇచ్చిన జీవోలను గ్రామస్థాయిలో అమలయేటట్టుగా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించి పై సమస్యలన్నిటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. గొర్ల కాపరులు అంటే చిన్న చూపులు చూడకుండా వారికి తగు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రానున్న రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకుండా గొర్రె కాపరులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని. కేవలం వాళ్ళ రాజకీయ అవసరాల కోసం ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇచ్చి పక్కకు తప్పుకోకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చి గొర్ల కాపరులు ఆదుకోవాలని ఈ మీడియా సమావేశంలో డిమాండ్ చేయడం జరుగుతుంది.

# గంధమల్ల చెరువుకు పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**





యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువు కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ మధ్య కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండి మత్తడిలు దుకుతున్నాయి. తుర్కపల్లి మండలంలో అతి పెద్ద చెరువు గంధమల్ల కూడా అలుగు పారుతుంది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు. ప్రత్యేక పూజలు చేశారు. గంగమ్మకు,చీర,కునుకుమ్మ, పసుపు పసుపు సమర్పించి, హారతులిచ్చి, కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని వర్షం లేని సమయంలో నగముల చెరువును నింపడం దానితోపాటు మిగతా చర్యలను నింపడం జరిగిందని ఇప్పుడు వరణ దేవుడు కరుణించి వర్షం సమృద్ధిగా పడి చెరువులన్నీ నిండి అలుగు పారడం జరుగుతుందని ఈ సందర్భంగా రైతులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# సీనియర్ ఫోటోగ్రాఫర్లను సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు.

**జనసముద్రం న్యూస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆగస్టు 19**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవము సందర్భంగా వేములవాడ పట్టణానికి చెందిన పలువురు సీనియర్ ఫోటో గ్రాఫర్లను మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ మరపురాని తీపిగుర్తులుగా మిగిలే చిహ్నాలనే ఎన్నో వ్యయ, ప్రయాసలకు ఓర్చుకుని చిత్రాలుగా అందించి మాచిన్నతనం నుండి ఫోటోగ్రఫీ వృత్తిలో జీవిస్తున్న వీరు ఎన్నో మధురమైన అనుభూతులను అందించే విధంగా ఫోటోలు తీసి అందించారని ప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్సవ



సందర్భంగా వేములవాడ పట్టణ ఫోటోగ్రాఫర్లు మ్యాన వెంగయ్య, మ్యాన దేవయ్య, బాబుజానీ, చల్లా లక్ష్మణ్, నారకట్ల మధు, మరియు మ్యాన భూమయ్య గార్లను సన్మానించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు డాక్టర్. బెజ్జంకి రవీందర్ మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని ఫోటోగ్రాఫర్లను గుర్తించి ట్రస్ట్ ద్వారా సన్మానించడం ఎంతో ఆనందంగాఉందనీ, నాటి ఫోటోగ్రఫీ విలువలు నేడు లేవని ఆరోజుల్లో ఫోటోగ్రాఫరును ఒక కుటుంబ సభ్యునిగా గుర్తించేవారని, ఇప్పుడున్న టెక్నాలజీ అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతిక మొబైల్ ఫోనులతో ఫోటోలు దిగుతూ ఉన్నారని, దాంతో ఫోటో గ్రాఫర్ల జీవన విధానం కష్టతరంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తోట రాజు, పొలాస రాజేందర్, గొంద ప్రసాద్ సగ్గు రాహుల్ మరియు సీనియర్ ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు

# యాదాద్రి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడిగా గూడూరు నరోత్తం రెడ్డి నియామకం

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.19) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన గూడూరు నరోత్తం రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు.ఈ నియామకాన్ని జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ మంగళవారం రోజున ప్రకటించారు.ఈ సందర్భంగా నరోత్తం రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించినందుకు ప్రజా సమస్యలపై పోరాడుతానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర,జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# జర్నలిస్టుల కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందించాలి

- **టీజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్**

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.19) జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి:-**



జర్నలిస్టుల కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందించి,ఆదుకోవాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు.ఎస్వీ కాన్ఫరెన్స్ ఏర్పాటు సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందించి ఆదుకోవాలని అన్నారు.సరైన సమయంలో వైద్యం అందక జర్నలిస్టులు మృతిచెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు కల్పించిన హెల్త్ కార్డు అన్ని కార్పోరేట్ హాస్పిటల్లో చెల్లుబాటు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.కురుస్తున్న భారీ వర్షాలకు జర్నలిస్టులు వార్త సేకరణలో భాగంగా పలు జాగ్రత్తలు తీసుకొని వార్తా సేకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా ప్రచార కార్యదర్శి సిరిల్ రాష్ట్ర నాయకులు సుక్క అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు రషీద్,జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కృత్యమేళా ప్రదర్శన.

- **మండల అభివృద్ధి అధికారి ఎన్.విజయ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.**

**జనసముద్రం న్యూస్ 20 ఆగస్ట్ 2025 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం మండల స్థాయి కృత్యమేళా ప్రదర్శనను నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి ఎన్. విజయ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ మేళాకు మండల పరిధిలోని అన్ని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తయారు చేసిన వివిధ రకాల బోధానోపకరణాలను కృత్యమేళా లో



ప్రదర్శించారు. మేళాను మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ తో పాటుగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దుర్గ భవాని,ఎల్ మనోహర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై మేళాను తిలకించారు. అనంతరం ఎంపిడివో మాట్లాడుతూ బోధనను సులభతరం చేసే విధంగా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించడానికి కృత్యాధార బోధన తోడ్పడుతుందని అన్నారు. కృత్య నమూనాలు ప్రదర్శించడానికి ఈ టి ఎల్ ఎం మేళా నిర్వహణ దోహద పడతాయని అన్నారు. ఎంఇవో మాట్లాడుతూ మండలస్థాయి మేళా లో ప్రదర్శించిన ఉత్తమమైన పది నమూనాలను ఎంపిక చేసి జిల్లాస్థాయి టి,ఎల్,ఎం మేలాకు పంపించడం జరుగుతుందని తెలిపారు. కృత్యా నమూనాలు ఎంపికకు న్యాయ నిర్ణేతలుగా శ్రీనివాస్ రెడ్డి కుమారస్వామి వాణి వ్యవహరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సి ఆర్ పి లు రాజు రవి కుమార్ సుమన్ ఎం ఆర్ సి సిబ్బంది సురేష్ నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలు అమలు చేయని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

- **దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.19) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

కార్మిక చట్టాలు చేయకుండా కనీస సౌకర్యాలు కల్పించకుండా కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.మంగళవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ,మండల పరిధిలో ఉన్నపరిశ్రమలలో కార్మిక చట్టాలు అమలు చేయని పరిశ్రమల యజమానియాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ,స్థానిక తహశీల్దారుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై సర్వే చేసి చేయడం జరిగిందని,భువనగిరి పట్టణంలో ఉన్న నివాసం ప్రాంత కార్మికులు అదేవిధంగా భువనగిరి పట్టణ పరిధిలో ఉన్న ఎల్లమ్మ గుడి,పారిశ్రామిక వాడలో కార్మికులు కార్మిక చట్టాలు యాజమాన్యాలు అమలు చేయకపోగా,స్థానికంగా



అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని,నివాస ప్రాంతాల్లో ఉన్న ఆ సంఘటన కార్మికులైన హమాలీ,భవనిర్మానం వివిధ పరిశ్రమలు పనిచేస్తున్న కార్మికులు మున్సిపల్ కార్మికులు, వడ్రంగి,మోటర్ మెకానిక్,ఎలక్ట్రిషన్స్ లాంటి కార్మికులు పని చేసుకుంటూ కుటుంబ జీవనం గడుపుతున్నారని,కార్మికులకు ప్రభుత్వాలు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా, కార్మిక చట్టాలు కూడా అమలు చేయడం లేదని,కార్మికులు తమ వ్యక్తిగతంగా ప్రభుత్వ రుణం కోసం దరఖాస్తు పెట్టుకునే వ్యక్తిగత కుటీర పరిశ్రమలు నడుపుకోవడానికి కూడా ప్రయత్నం చేసిన కార్మికులకు ప్రభుత్వం ఎలాంటి సదుపాయం కూడా అందించలేదని, ప్రభుత్వం సంఘటిత అసంఘటితరంగా కార్మికులను ఆదుకోవాలని, ఇండస్ట్రీ ఏరియాలో రిచ్ ఇండియా కుర్చీల కంపెనీ,డాంబర్ ల కంపెనీ,వివిధ కెమికల్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు కూడా చెల్లించకుండా, కార్మిక చట్టాలు అమలు చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నదని, అదనపు గంటలు పని చేయించుకుంటున్నదని, కార్మిక చట్టాలైన ఈఎస్ఐ గాని పీఎఫ్ గానీ ఇన్సూరెన్స్,బోనస్ లాంటి సౌకర్యాలు కల్పించడం లేదని,కార్మికులు ఎవరైనా వేతనాలు పెంచమని అడిగినా, కార్మిక చట్టాలు అమలు చేయమని అడిగినా, ఉద్యోగాల నుండి తొలగిస్తామని యాజమాన్యాల నుండి బెదిరింపులు జరుగుతున్నాయని, ప్రభుత్వ అధికారులు కార్మిక శాఖ అధికారులు కూడా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని,వెంటనే కార్మిక చట్టాలు అమలు పరిశ్రమలపై చర్యలు తీసుకొని, కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేసి,కనీస వేతనాలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, శంకరయ్య, కిష్టయ్య, బాలయ్య, కోటేష్, లక్ష్మయ్య, యుగేందర్, హరీష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిప్పకుర్తి శ్రీనివాస్ కు పద్మ చక్ర అవార్డు

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19:**



జైపూర్ మండలం, ఇందారం గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారులు, చిత్రకళ ఉపాధ్యాయుడు, చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు చిప్పకుర్తి శ్రీనివాస్ కు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన ప్రముఖ హాస్య నటులు, మాజీ మంత్రి వర్యులు బాబు మోహన్ చేతుల మీదుగా "పద్మ చక్ర - 2025 అవార్డు" ని హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో చిప్పకుర్తి శ్రీనివాస్ కు అందించారు. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి ఎంతో ఉపాధ్యాయులు, చిత్రకారులు, కవులు అనేక రంగాలకు చెందిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. చిత్రకళ ఉపాధ్యాయుడిగా, చిత్రకారుడిగా, చైతన్య వంతంగా, మార్గదర్శకంగా బోధిస్తూ ఉపాధ్యాయ వృత్తికి అంకితం అయినా చిప్పకుర్తి శ్రీనివాస్ కు ఈ అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందని సంస్థ చైర్మన్ శ్రీనివాస రాజ్ అన్నారు. చిత్రరంగంలో అనేక మంది చిత్రకారులకు ఉపాధి కల్పిస్తూ, తెలుగు సినిమా ఇండస్ట్రీలో అనేక సినిమా లకు పెయింటింగ్ లు చేస్తూ తనదైన శైలి లో పేరు తెచ్చుకున్న చిప్పకుర్తి శ్రీనివాస్ ను అభినందించారు. చిప్ప కుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు తనకి మరింత బలాన్ని, ప్రోత్సాహాన్ని ఇచ్చిందని శ్రీనివాస్ సంస్థ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంచిర్యాల జిల్లా చిత్రకారులు, ప్రముఖులు, ఉపాధ్యాయులు, వివిధ రంగాలకు చెందిన వారు శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు...

# పీర్జాదిగూడ లోతట్టు ప్రాంతాలలో తుంగతుర్తి రవి పర్యటన

- **వరద ముంపు ప్రాంతాలలో నూతన డ్రైనేజ్ లను నిర్మించండి**
- **వర్షపు నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**
- **సంబంధిత అధికారులకు తుంగతుర్తి రవి విజ్ఞప్తి**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.19) జనసముద్రం న్యూస్ పీర్జాదిగూడ:-**





గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు కాలనీలు జలమయమై ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పలు లోతట్టు ప్రాంతాలలో పర్యటించి,ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని,లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజీల వెడల్పు పెంచుతూ, అవసరమైన చోట నూతన డ్రైనేజీ పైప్ లైన్ లు వేయాలని,వర్షం నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత ఏ ఈ,ఇతర వర్కింగ్ ఇన్స్పెక్టర్లకు తుంగతుర్తి రవి సూచించారు. అంతేకాకుండా డెంగ్యూ,మలేరియా, వంటి వ్యాధులు రాకుండా ప్రజలు కూడా తమ పరిసరాలలో వర్షపు నీరు నిలవకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తుంగతుర్తి రవి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు, అధికారులు మున్సిపల్ సిబ్బంది వివిధ కాలనీలా అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ బీజేపీ మతోన్మద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

- **సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పట్ల స్కైలాబ్ బాబు పిలుపు**

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.19) జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:-**

ఆర్ఎస్ఎస్,బీజేపీ మతోన్మద,ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా,ప్రజాస్వామ్యం,లౌకికత్వం,భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుదామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పట్ల స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.మంగళవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణంలోని జి.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం పోచంపల్లి పట్టణ,మండల మరియు బీబీనగర్ మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతుల్లో రెండవ రోజు క్లాసు బోధించడానికి విచ్చేసిన స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ మతోన్మాద ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ పదకొండు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల మీద దాడులు చేస్తూ ఇదేమని ప్రశ్నించిన ప్రతి ఒక్కరి పైన నిర్బంధాలను ప్రయోగిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ప్రభుత్వ రంగ సంస్థలను,అడవులను తన అనియాయులైన అంబానీ,అదానీలకు,కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెడుతున్నారని విమర్శించారు.భారత రాజ్యాంగంలో ప్రజలకు కల్పించిన ప్రజాస్వామ్యం,సామ్యవాదం,లౌకిక తత్వం,స్వేచ్ఛ లాంటి వాటిని తొలగించి,తన మనువాద




ఎజెండను ప్రవేశపెట్టాలని చూస్తున్నారని అన్నారు.మోడీ పాలనలో విద్య,వైద్యం,ఉపాధి సామాన్య మానవునికి అందే పరిస్థితి లేదని అన్నారు.మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు పెంచడంతో పేదలు రెండుపూటల తిండి తినే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తపరిచారు.ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.దేశ సమైక్యత, సమగ్రత కోసం,ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని స్కైలాబు బాబు పిలుపునిచ్చారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాలను అన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రధానంగా పెన్షన్ దారులు నూతన పెన్షన్లు ఇవ్వకపోవడం,పెంచి ఇస్తానన్న డబ్బులు ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వారికి వెంటనే ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని అన్నారు.గ్రామాలలో పాలకవర్గం లేకపోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలు తిష్ట వేశాయని అన్నారు.ప్రజలు తమకు ఉన్న సమస్యలను ఎవరికి చెప్పాలో అర్థం కాని పరిస్థితి ఉన్నదని అన్నారు.గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని,ఈనెల 20 నుండి 25 వరకు గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో పర్యటనలు చేసి గ్రామపంచాయతీల ముందు ఆందోళన చేపడతామని,28 నుంచి 30 వ తేదీ వరకు తహశీల్దార్ కార్యాలయాల ముందు దీక్షలు, ధర్నాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ రెండు రోజుల క్లాసులకు ప్రిన్సిపల్ గా సిపిఎం పోచంపల్లి పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ వ్యవహరించగా ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,కోట రామచంద్రారెడ్డి, మాజీ జిల్లా కమిటీ సభ్యులు సభ్యులు పగిళ్ల లింగారెడ్డి,బీబీనగర్ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పోచంపల్లి, బీబీనగర్ మండలాల కార్యదర్శి వర్గసభ్యులు మంచాల మధు,ప్రసాదం విష్ణు,గూడూరు బుచ్చిరెడ్డి,అందెల జ్యోతి,యస్.డి ఉమర్,పోచంపల్లి పట్టణ,మండల,బీబీనగర్ సంబంధించిన మండల కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, నోముల కృష్ణారెడ్డి, నెలికంటి జంగయ్య, పత్తి బిక్షపతి,కోటా అశోక్,బుగ్గ లక్ష్మయ్య, పొన్నమోని కృష్ణ, బోయపల్లి పుష్పలత, గూడూరు రాంమిరెడ్డి, సామ జంగారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, బేతి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాయికృష్ణ నగర్ లో విద్యుత్ అధికారులతో పర్యటించిన కార్పొరేటర్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.19) జనసముద్రం న్యూస్**



చర్లపల్లి డివిజన్ సాయి కృష్ణ నగర్‌లో విద్యుత్ హెచ్చుతగ్గుల సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇంట్లలో విద్యుత్ పరికరాలు దెబ్బతినడం,ఇటీవల శంకర్ గౌడ్ ఇంట్లో అగ్నిప్రమాదం జరగడంవంటి ఘటనల నేపథ్యంలో కాలనీవాసులు సమస్యను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కి తెలియజేశారు.ఈ మేరకు కార్పొరేటర్ విద్యుత్ అధికారులతో మంగళవారం కాలనీలో పర్యటించి విద్యుత్ హెచ్చుతగ్గులు నివారించేందుకు పాత లైన్లను మార్చి కొత్తవి వేయాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు.అలాగే సాయి కృష్ణ నగర్‌లో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉండడంతో తాత్కాలికంగా మరమ్మతులు చేయించి, త్వరలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు వేయిస్తామని కార్పొరేటర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఏఈ బాల్ రాజ్,వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,కాలనీ వాసులు హంస రావు,మోహన్ రాజు,శంకర్ రెడ్డి,శ్రీనివాస్,మురళీ,వేణు స్వామి,శంకర్ గౌడ్,శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలి

- అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను పరిశీలించిన రామగుండం సిపి, మంచిర్యాల జిల్లా కలెక్టర్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధిఆగస్టు 19, 2025:**





జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా ఉందని, యూరియాను పంట సాగుకు మాత్రమే వినియోగించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం రోజున మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి మండలం పార్ పల్లి గ్రామ వద్ద ఏర్పాటుచేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ టీం ద్వారా యూరియా అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 2 వేల 500 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం ఆగస్టు 19 నాటితో పోలిస్తే 500 మెట్రిక్ టన్నుల యూరియా ఎక్కువగా విక్రయించడం జరిగిందని తెలిపారు. యూరియా లేదనే అవాస్తవాన్ని ఎవరు నమ్మకూడదని, సాగుకు అవసరమైన 3 బస్తాలలో 2 బస్తాలను ఇప్పటికే రైతులకు అందించడం జరిగిందని, మిగిలిన 1 వస్తా యూరియాను సకాలంలో అందిస్తామని తెలిపారు. రైతులకు రాయితీతో 265 రూపాయలకు ఒక బస్తా చొప్పున యూరియా అందించడం జరుగుతుందని, పంట సాగుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించకూడదని తెలిపారు. అధిక మొత్తంలో యూరియా కొనుగోలు చేసే వారి వివరాలను పరిశీలించడం జరుగుతుందని, అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 14వ తేదీన సరైన ఆధారాలు లేకుండా అక్రమంగా యూరియా రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకొని సంబంధిత వ్యక్తులపై 6ఎ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. యూరియా విక్రయ దుకాణదారులు తమ దుకాణంలో యూరియా నిల్వలు, ధరల పట్టికను ప్రదర్శించాలని, వ్యవసాయ శాఖ అధికారులు యూరియా సంబంధిత వివరాలతో ప్రతిరోజు నివేదిక అందించాలని తెలిపారు. డ్రోన్ ల ద్వారా పిచికారి చేసే మినీ యూరియా జిల్లాలోని చెన్నూర్ లో అందుబాటులో ఉందని, అవసరం కలిగిన రైతులు వినియోగించుకోవాలని తెలిపారు.

# హుజురాబాద్ లో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి శోభాయాత్ర.

- ముఖ్య అతిధులుగా విచ్చేసిన సిఐ కరుణాకర్

**జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ ఆగస్టు 19**



కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణములో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమినీ పురస్కరించుకొని ప్రతిమను 16 వ తేదీన హుజూరాబాద్ విద్యానగర్ కాలనీలో శస్త్ర స్కూల్ వద్ద ప్రతిమ నెలకొల్పి నిత్య పూజలు చేసి 4వ రోజు 19వ తేదీ ఊరేగింపు చేయడం జరిగింది. 4వ రోజు శ్రీ కృష్ణ ప్రతిమను ఊరేగింపు కొలువు ప్రాంగణం నుండి హుజూరాబాద్ పురవీధుల్లో తిరిగి మంటపం వద్దకు పల్లకి సేవ చేసి ప్రతిమ కొలువు తీరే ప్రాంగణం వరకు శ్రీ కృష్ణ ప్రతిమను మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 వరకు ఊరేగింపు ఊరులోని వారందరికీ ఎరక పరుచుట ఈ ఊరేగింపు కార్యక్రమం చేస్తున్నాము తెలియజేశారు. ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ చేసి శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం పట్టణ పురవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది . భగవద్గీత శ్లోకల ఉచ్చారణ తో భక్తులు పరవశించి ఊరేగింపు కార్యక్రమంలో చాలా ఇష్టంగా పాల్గొన్నారు. పట్టణ వాసులు భక్తులు కలిసి కోలాట నృత్యాలు చేసి చాలా గొప్ప కార్యక్రమము అని ఇందులో పాల్గొనడం మా అదృష్టమని తెలియజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమిలోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం మోక్షము నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా శ్రీకృష్ణ పక్షంలో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీకృష్ణుడు జన్మించడం శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానమును ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు అమావాస్యలో చీకటికి పోతాడు అంటే జన్మలోకి వెళ్తాడు అని అర్థం అందుకే శ్రీకృష్ణుడు పౌర్ణమి అమావాస్యలకి మధ్యలో ఉన్న అష్టమినే ఎంచుకొని జగద్గురువుగా పుట్టడం జరిగింది జ్ఞాన అజ్ఞానములకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని జ్ఞానం నేర్చుకోవాలని ఈ సందర్భంగా హుజూరాబాద్ శాఖ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హుజురాబాద్ సీఐ కరుణాకర్ పాల్గొని స్వామివారికి ఖాయా కర్పూరం సమర్పించి పల్లకి మోశారు సీఐ మాట్లాడుతూ చాలా గొప్ప కార్యక్రమము ఇందులో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని శ్రీకృష్ణ భగవానుడు తెలిపిన భగవద్గీత జ్ఞానం అందరూ తెలుసుకొని ఆచరించి సన్మార్గంలో ప్రయాణించాలని తద్వారా మంచి సమాజం నిర్మాణం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి ,ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి లక్షట్ పేట్ శాఖ అధ్యక్షులు రసబత్తుల రావణ్ రాజు, రిపోర్టర్ శ్రీరామోజు సతీష్ చారి, రిపోర్టర్ కందుకూరి మహేష్ చారి, గోపికృష్ణ, తిరుపతి చారి, రాంబాబు, కుమారస్వామి, రామస్వామి,రాహుల్, శ్రవణ్, అభిరామ్, సిద్ధార్థ్, శివ సాయి, ఫణిందర్, బోయినపల్లి సంతోష్, నరేష్, శ్రీదేవి, జ్యోతి, పద్మ, ప్రియాంక, సరిత, దివ్య, చంద్రవ్వ, మౌనిక, అక్షర, అద్వితీయ, నక్షత్ర, ఆశ్రిత ఆరాధ్య, గోదావరిఖని దివ్య, స్రవంతి, రాకేష్, మోక్షజ్ఞ, ఋషి, సంతోష్, భక్తులు కాలనీవాసులు పట్టణ ప్రజలు తదితరులు ఊరు ఎరిగింపు కార్యక్రమములో పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన మహిళా సమాఖ్య సహా సభ్యుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 20**





మహబూబాబాద్ జిల్లా మండలంలోని ఆమనగల్ బలరామ్ తండాకు చెందిన మూడ్ అనిత పక్షం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలపాలై పలు హాస్పిటల్స్ చుట్టూ తిరిగి సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చులు చేశారు. అప్పులు చేసి ఆర్థికంగా నష్టపోయి వున్న తోటి మహిళా కుటుంబం దీన పరిస్థితిని చూసి చలించిన రాజేశ్వరి గ్రామైఖ్య సంఘం వీవోఏ బృంధం ఇస్లావత్ దివ్యబాయి గ్రూపు ఆకుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చి రూ. 25 వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన ఇస్లావత్ సరిత సురేష్ ప్రమాదవశాత్తు కాలు విరిగి చికిత్స పొందుతుండటంతో రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సంధర్భంగా మహబూబాబాద్ మహాలక్ష్మి మండల సమాఖ్య ఏ.పీ.ఎం మాలోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ మహిళా సంఘాల కుటుంబాలు విధీవశాత్తు ఆర్థికంగా కష్టాలపాలైన సంధర్భంగా ఆపదలో అండగా మేమున్నామంటూ ముందుకు వచ్చి ఆదుకోవడం పట్ల వీ.ఓ.ఏ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి కో-ఆర్డినేటర్ మంచాల సుమలత, సంఘ సభ్యులు ఇస్లావత్ వీణ, విజయ, అనూష, ఝాన్సీ, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ సాధన సమితి సమావేశం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.19) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ మున్సిపల్ శివరెడ్డి గూడ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో రైతు రుణమాఫీ సాధన సమితి కంట్లం గౌరీ శంకర్ (శంకరప్ప) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.రైతు రుణమాఫీ గురించి ఏ విధంగా ముందుకు వెళ్లాలనే, ప్రభుత్వంపై పోరాటం రైతులకు రుణమాఫీ చేసే వరకు కార్యచరణ నిర్ణయించడం జరిగింది. 23/8/2025 ఉదయం 10.00 గంటలకు శనివారం రోజున ఎదులాబాద్ గ్రామంలో రైతు సమావేశం మరియు తదుపరి కార్యచరణ ఆ రోజు నిర్ణయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,బ్యాంకు డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి,చందుపట్ల ధర్మ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్లు కొమ్మిడి మహిపాల్ రెడ్డి,మాయ నరేష్,నాయకులు బసవరాజు గౌడ్,రైతులు కట్టా హరినాద్ రెడ్డి,కోటిరెడ్డి,బి రెడ్డి రవీందర్ రెడ్డి,కట్ట మధుసూదన్ రెడ్డి,కొత్త కాపు జైపాల్ రెడ్డి,భాస్కర్ గౌడ్,బొంత జైపాల్ రెడ్డి,మురళి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కానందున రైతు రుణమాఫీ సాధన సమితి ఏర్పాటు చేయడం జరిగింది కావున ఘట్కేసర్ ఉమ్మడి మండలంలో ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# పసిబిడ్డ ప్రాణానికి ప్రతి రూపాయి సాయమే - టీచర్ జలంపల్లి శ్రీనివాస్

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19:**






నెన్నెల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సేని రవి గీతాంజలి దంపతుల వారం రోజుల పసిపాపకు పేగు బ్లాక్ అయ్యి శస్త్ర చికిత్స కోసం హైదరాబాదులోనిజూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు, రవి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు, ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. మిత్రుడు శ్రీనివాస్ రాంటెంకి ద్వారా సమాచారాన్ని అందుకున్న కోవిడ్ వాలంటరీస్, సోపతి వెల్ఫేర్ స్వచ్ఛంద సభ్యులు జలంపల్లి శ్రీనివాస్ దాతల ద్వారా సేకరించిన 16,702/- రూపాయలు సహాయం అందించారు. ప్రస్తుతం శస్త్రచికిత్స పూర్తై పాప పరిశీలనలో ఉంది. సహాయం అందించిన అందరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.19) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**





ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఘట్కేసర్ మండల్ ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొక్క శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయంలో కెమెరా సృష్టికర్త లూయిస్ విలియం హెన్రీ జోసఫ్ నైస్ ఫోర్ ల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేదే ఫోటో నేటి జ్ఞాపకాలను రేపటికి అందించేదే ఫోటో కరిగిపోయే కాలంలో ఎప్పటికీ నిలిచేది ఫోటో అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు బొక్క శేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి తాల్క రాములు,మాజీ అధ్యక్షులు వెంకట్ ముదిరాజ్,ఉదయ్ కుమార్,మడిపడిగా నరేష్,మాజీ ప్రధాన కార్యదర్శి ఎంపాల రవీందర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు సీనియర్ ఫోటోగ్రాఫర్లు జ్ఞాన్ కుమార్,మడిపడిగ ఆంజనేయులు,మడిపడిగ శ్రీనివాస్,ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# పాఠశాలకు గ్రీన్ బోర్డుల ప్రధానం

**జన సముద్రం న్యూస్ 19 ఆగస్టు బిజినపల్లి మండలం**




లింగసానిపల్లి విద్యార్థులకు మెరుగైన వసతులతో అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది అని కూచుకుల్ల సరిత రాజేష్ రెడ్డి అన్నారు. కూచుకుల్ల ఫౌండేషన్ తరపున లింగసానిపల్లి ప్రభుత్వ పాఠశాలకు గ్రీన్ బోర్డులను అందించారు. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువులో రాణిస్తున్నారని కూచుకుల్ల సరిత రాజేష్ రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన గార్లపాటి మోహన్ గౌడ్ కు వీల్ చైర్ అందించారు.స్కూలుకు గ్రీన్ బోర్డ్ అందించడం పట్ల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులు ఎమ్మెల్యే దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మాజీ సర్పంచ్ సందడి నరేందర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గార్లపాటి నరేందర్ గౌడ్ ,గార్లపాటి శివ గౌడ్, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. గ్రీన్ బోర్డులను అందజేస్తున్న కూచుకుల్ల సరిత రాజేష్ రెడ్డి

# శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహానికి బ్రాస్ కవచాలు దాత వాకిటి శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.19) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి విగ్రహానికి (బ్రాస్ కవచాలు) దాత వాకిటి శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి రూ. 115000/- ఒక లక్ష పదిహేను వేల రూపాయలు రూపాయలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ అరిగే వెంకటేష్,పెంటబోయిన రాము,గౌరవ అధ్యక్షులు అరుముళ్ల జహంగీర్,అరుముళ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తహసిల్దార్ సర్వే యర్.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్**



రూ. 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తహసీల్దార్, సర్వేయర్ రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో తన అమ్మమ్మకు చెందిన భూమిని నమోదు చేసేందుకు, రికార్డుల్లో తప్పులను సవరించేందుకు ఒక వ్యక్తి వద్ద రూ. 1 లక్ష లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్ చింతకింది లలిత, సర్వేయర్ కోట రవి బాధితుడి ఫిర్యాదు మేరకు రూ. 50,000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

# ఆపరేషన్ కగార్ కు' వ్యతిరేక సభను విజయవంతం చేయండి

● వరంగల్ బహిరంగ సభ కరపత్రం పోస్టర్ ఆవిష్కరణ

జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ ఆగస్టు 19



వరంగల్ లోని అంబేద్కర్ భవన్ లో ఆగస్టు 24 న నిర్వహించే ఆపరేషన్ కగార్ కు వ్యతిరేక సభను విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రం రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ%% ఈ సభ ద్వారా 'ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలని, కాల్పుల విరమణ ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు.ఆదివాసీల హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలుతున్నట్లు తెలిపారు. 1/70 చట్టాన్ని అమలు చేయాలని,అటవీ హక్కుల పరిరక్షణ చట్టం, పెసా చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశ సంపద అందరిదని, కేవలం కార్పొరేట్లదే కాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది ముక్కెర రాజు ,సొల్లు బాబు, ఆర్టీసీ నాయకులు మార్త రవీందర్, ఠాగూర్ సింగ్, ప్రభాకర్, న్యాయవాదులు తాళ్లపల్లి కుమారస్వామి, బండి రమేష్, భారత్ బచావో నాయకులు సత్తిరెడ్డి, సదానందం, మహేందర్ రెడ్డి, అలాగే తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు అరల్లి మల్ల గౌడ్, అయిందాల అంజన్న, గొల్లూరి ప్రవీణ్ కుమార్ వంటి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సభకు ప్రజలు, విద్యార్థులు, మేధావులు, కార్మికులు, రైతులు, మహిళా, దళిత సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# శ్రీ శ్రీ శ్రీ దేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి 24 వ వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 20



కూకట్పల్లి మూసాపేట్ లోని వెంకటేశ్వర నగర్ కాలనీ లో మూసాపేట్ సగర( ఉప్పర) సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 24వ వార్షికోత్సవ కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం అంగరంగ వైభంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని, వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని, స్వామి వారి కృపా ప్రజలందరి పై ఉంటుంది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఆలయ చైర్మన్ దామోదరయ్య సాగర్, సెక్రెటరీ మన్యం సాగర్, వైస్ చైర్మన్ సాయిలు సాగర్, కోశాధికారి గోపి సాగర్, సగర సంఘం అధ్యక్షులు లోకేష్ సాగర్, యూత్ అధ్యక్షులు నాగరాజు సాగర్, గౌరవ సలహాదారు గడ్డపార వెంకటయ్య సాగర్, మహేష్ సాగర్, వెంకటేష్ సాగర్, రవి సాగర్, కృష్ణ సాగర్, సురేందర్ సాగర్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఫర్టిలైజర్ షాప్, పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 20





మహాబూబబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో విస్తృతంగా పర్యటించారు, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాల, ఫర్టిలైజర్ షాప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న పిల్లలకి నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ క్లాసుల ద్వారా తరగతుల నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టు వారీగా పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్యా బోధనలు అందించాలన్నారు, ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని, పాఠశాల పరిసరాలు డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ మరుగుదొడ్లు తదితర ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం నిత్యం సానిటేషన్ నిర్వహించాలని ఆదేశించారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలన్నారు, పిల్లల విద్యాసామర్థ్యాలను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు, జిల్లాలో యూరియా కృత్రిమ కొరత సృష్టించద్దని, అధిక ధరలకు అమ్మ వద్దని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియాను అమ్మకాలు జరపాలని, రైతులకు అందుబాటు సమయాలలో సంబంధిత ఫర్టిలైజర్ షాపులను ప్రారంభించాలని, ఆన్లైన్ విధానం ద్వారా మాత్రమే రైతు యొక్క వివరాలు పాసుబుక్ ఆధార్ కార్డు ద్వారా అమ్మకాలు జరపాలని, దుకాణంలోని ఆన్లైన్ ఓపి ఎమ్మెస్, ఫిజికల్ గోడౌన్ నిలువలు కచ్చితంగా ఉండాలన్నారు, స్వయంగా రిజిస్టర్ లను పరిశీలించి ఖచ్చితమైన సమాచారం రైతులకు చేరవేయాలని ఆరోజు స్టాక్ వివరాలు రావలసిన స్టాక్ వివరాలు అన్ని రైతులకు విషయ సూచిక ద్వారా తెలియజేయాలన్నా, నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని, ప్రస్తుతం రైతులు వేసుకున్న పంటలకు అనుగుణంగా ఫర్టిలైజర్స్ మందుల వినియోగం పూర్తిగా తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, వానాకాలం సీజన్ లో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు, మందుల స్టాక్ వివరాలు సిబ్బంది హాజరు వివరాలు ఆయన పరిశీలించారు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజన్కు అనుగుణంగా వైద్య కార్యాచరణ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత సిబ్బందిని ఆదేశించారు, జిల్లాలోని ప్రత్యేక అధికారులందరూ వారికి కేటాయించిన మండలాలలో వర్షాకాలం వరదల కారణంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని సిద్ధంగా ఉండాలని, ప్రతి ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ నిర్వహించి, యూరియా నిలువలను సరిచూసుకోవాలన్నారు, వసతి గృహాలు, పాఠశాలలు క్రమం తప్పకుండా సందర్శించాలన్నారు, ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డోర్నకల్ తహసిల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

# సర్వీస్ రిక్వెస్ట్ లను నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయండి: డిప్యూటీ కమిషనర్ చెన్నుడు




రెవెన్యూశాఖ వారాంతపు సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ చెన్నుడు మాట్లాడుతూ ఐ.జి.ఆర్.ఎస్ అసెస్మెంట్ లను క్రమం తప్పకుండా పరిశీలించి ఆన్లైన్లోనే పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా అడ్మిన్ కార్యదర్శుల లాగిన్ లలో ఉన్న సర్వీస్ రిక్వెస్ట్ లను వేగవంతంగా క్లియర్ చేసి ప్రజలకు అందించాల్సిన పౌర సేవలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. టాక్స్ రివిజన్ సర్వే ద్వారా సేకరించిన డేటా మేరకు నూతన భవనాలను పన్ను పరిధిలోకి తీసుకురావాలని, అదనపు అంతస్తులకు పన్నులను విధించి, ఖాళీ స్థలం పన్నులు, డ్రైనేజీ పన్నులను వంద శాతం వసూలు చేయాలని సూచించారు. పన్నులు బకాయిలు ఉన్న అన్ని ఖాళీ స్థలాలలో యజమానులకు సూచనలు జారీ చేస్తూ నోటీసు బోర్డులు ప్రదర్శించాలని తెలిపారు. బకాయి ఉన్న ప్రతి ఒక్క ఇంటిని సందర్శించి పన్నుల వసూళ్లను ప్రతిరోజు క్రమం తప్పకుండా చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారులు శ్రీనివాసులు,సమద్, సూపర్ ఇంటెండెంట్ చినబాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు

# స్లాబ్ కల్వర్ట్ నిర్మాణాలకు అధికారుల చర్యలు




వింజమూరులోని కావలి రోడ్డు మార్గంలో విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఎదురుగా ఉన్న రెండు వీధులకు దారి సౌకర్యం కోసం స్లాబ్ కల్వర్టుల నిర్మాణానికి గ్రామ పంచాయితీ సర్పంచ్ నల్లగొండ్ల సుజన,పంచాయితీ కార్యదర్శి కొప్పోలు రామారావులు శ్రీకారం చుట్టారు.ఈ క్రమంలో మంగళవారం నాడు పంచాయితీ రాజ్ శాఖ ఏఈ తిరుమలయ్య స్లాబ్ కల్వర్టు నిర్మాణం ప్రదేశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు.ప్రస్తుతం నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న క్రమంలో రెండు ప్రాంతాలలో హైవే ఆథారిటీ అధికారులు తవ్వేసి వాటిపై డ్రైన్ లు నిర్మించారు.ఈ పరిణామంతో స్థానిక ప్రజలకు అటు ఇటు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందికరంగా మారింది.సదరు విషయాలను స్థానిక ప్రజలు దారి సౌకర్యానికి ఏర్పాట్లు చేయాలని గ్రామ పంచాయితీ దృష్టికి తీసుకువచ్చారు.సమస్యల పరిష్కారంలో భాగంగా స్లాబ్ కల్వర్టుల నిర్మాణానికి పంచాయితీ పాలకవర్గం నడుం బిగించింది. పంచాయితీ రాజ్ ఏఈ తిరుమలయ్య ఈ దారి మార్గాలను పరిశీలించడంతో పాటు త్వరలోనే స్లాబ్ కల్వర్టులు నిర్మించి ప్రజల అసౌకర్యాలకు పరిష్కార మార్గాలు చూపనున్నట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా పి ఆర్ ఏఈ వెంట స్థానిక నేతలు ఉదయగిరి మార్కెటింగ్ కమిటీ మాజీ డైరెక్టర్ గురిజాల వాసు నాయుడు,మలినేని పవన్ కుమార్,సంజయ్ రాయుడు తదితరులు ఉన్నారు.

# జిల్లాలో రైతులకు యూరియా ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

● ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించవద్దు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 20





మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నీ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గోదాములో నిల్వ ఉన్న యూరియా బస్తాలను పరిశీలించారు. రైతులకు ఎరువులు సమయానికి అందేలా గోదాంల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదని స్పష్టం చేశారు. గోదాంలలో నిల్వ ఉంచిన ఎరువులను కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే పంపిణీ చేయాలని అన్నారు. వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యూరియా కోసం రైతులకు ఇబ్బంది పడకుండా చూడాలని, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని యూరియాను సకాలంలో అందించాలన్నారు. యూరియా స్టాక్ను ప్రభుత్వ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లతో పాటు ప్రైవేట్ డీలర్ల ద్వారా కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు తమ అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాల్సిందిగా ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో యూరియా కృత్రిమ కొరత తలెత్తకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. జిల్లాలో రైతులకు ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన అన్నారు, వీలైతే టోకెన్ స్మార్ట్ ల ద్వారా అమ్మకాలు జరపాలని సూచించారు. పూర్తిస్థాయిలో యూరియా అమ్మకాలపై పోలీస్ యంత్రాంగం దృష్టి పెట్టిందన్నారు. అన్ని లిమండలాలకు యూరియా నిలువలు వచ్చేలా ప్రభుత్వం, అధికారయంత్రాంగం కృషి చేస్తుందని, ప్రతి మండలానికి యూరియా లోడ్ లు వస్తాయని, రైతులు కొంత సంయమనంతో వ్యవహరించాలని కోరారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు గూడూరు పిఎస్ ఎస్ఐ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లింగారెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మార్వో నాగ భవాని, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డి సి ఓ ఎన్వి రావు, ఏవో ఎండి అబ్దుల్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీశక్తి ఉచిత బస్సు పథకానికి అద్భుతమైన స్పందన

**టీడీపీ మహిళా నేత నూతలపాటి. జయలక్ష్మి....**



ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ పథకం స్త్రీశక్తికి అద్భుతమైన స్పందన కనిపిస్తోందని ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా కార్యదర్శి,వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సభ్యురాలు నూతలపాటి జయలక్ష్మి పేర్కొన్నారు.ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో రోజు రోజుకూ మహిళా ప్రయాణికుల సంఖ్య పెరుగుతోందన్నారు.ఈ క్రమంలో సోమవారం నాడు ఒక్క రోజులోనే 18 లక్షల మందికి పైగా మహిళలు జీరో ఫేర్ టికెట్ తో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించినట్లు గణంకాలు చెబుతున్నాయన్నారు.దీంతో వారికి దాదాపుగా రూ.7 కోట్లకు పైగా ఆదా అయ్యిందని తెలిపారు. పథకం ప్రవేశపెట్టిన నాలుగు రోజుల్లో సుమారుగా 47 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోగా దాదాపు రూ.19 కోట్ల మేర వారికి ఆదా కావడం జరిగిందన్నారు.రాష్ట్రంలో స్త్రీశక్తి పథకం అమలు తీరుపై ఆర్టీసీ ఉన్నతాధికారులతో సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించడం మహిళల పట్ల అయనకున్న ఆదరాభిమానాలు తేటతెల్లం అవుతున్నాయన్నారు.ఘాట్ రూట్లలోని ఆర్టీసీ సర్వీసుల్లో సైతం స్త్రీశక్తి పథకం అమలుకు సీఎం అంగీకారం తెలపడం శుభ పరిణామం అన్నారు.ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద ప్రయాణించే మహిళల గుర్తింపు ధృవీకరణ కోసం ఆధార్ జిరాక్సుతో పాటు మొబైల్ డిజిటల్ లాకర్లోని సాఫ్ట్ కాపీని కూడా అనుమతించాలని ముఖ్యమంత్రి ఆదేశించడం మహిళా లోకం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత స్పష్టం అవుతుందన్నారు. ఈ క్రమంలో రోజువారీ ప్రయాణంలో తమకు ఎంత మేర ఆదా అవుతుందన్న అంశాలను మహిళలు తమతో సంతోషంగా పంచుకుంటున్నట్లు జయలక్ష్మి తెలియజేశారు.స్త్రీశక్తి పథకం వర్తించే సర్వీసులను మహిళలు సులభంగా గుర్తించేలా బస్సు లోపలా బయటా బోర్డులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాజాగా అధికారులకు మార్గ దర్శకాలు చేయడం అభినందనీయమని నూతలపాటి జయలక్ష్మి సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బయ్యారం సింగిల్ విండో చైర్మన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 19



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న పీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో బయ్యారం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ జ్యూయలరీ వ్యాపారస్తుడు చందా రామకృష్ణ - వరలక్ష్మి దంపదుల ప్రధమ కుమారుడు సాయి ఉత్తేజ్ - చందన గార్ల వివాహానికి బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకలలో వారితో పాటు సింగిల్ విండో డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్,మాజీ ఎంపీపీ కిషన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల శ్రీనివాస్, సూరం సుధాకర్ రెడ్డి, చంద్ర రెడ్డి, కొల్లా వెంకటేశ్వర్లు,సిపిఎం మండల కార్యదర్శి నంబూరి మధు,బంధువులు తదితరులు పాల్గొన్నారు..

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం,ఆగస్టు 20.2025

## కొత్త బార్ నోటిఫికేషన్ జారి చేసింది. చింతలపూడి ఎక్సైంజి వారు నగర పంచాయతీ పరిధిలో మంజూరు చేయడం జరిగింది.




జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు 19

ఈ బార్ కు దరఖాస్తుదారులు నాన్ రెఫండబుల్ అప్లికేషన్ ఫీ ఫీజు కింద రూ.5,00,000/- లను, ప్రాసెసింగ్ ఫి కింద రూ. 10,000/- లను చలానా రూపంలో ఆన్లైన్ లో గాని ఆఫ్ లైన్ లోగాని చెల్లించవలెను. ఒక బారు లైసెన్స్ ఫీజు 20252026సంవత్సరమునకుగానురూ.35,00,000/-,లు,2026 2027 సంవత్సరము రూ.38,50,000/- , 2027-2028 సంవత్సరమునకు రూ.42,35,000/- గవర్నమెంట్ వారు లైసెన్స్ ఫీజును నిర్ణయించడం జరిగింది.

ఈ బార్ కు దరఖాస్తుదారులు ఆన్లైన్ ద్వారా గాని ఆఫ్లైన్ ద్వారా గాని దరఖాస్తు చేసుకోవచ్చని దరఖాస్తులను లాటరీ పద్ధతిలో కలక్టర్ సమక్షం లో డ్రా తీయబడుతుంది. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను ఏలూరు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ , కార్యాలయములో అందచేయవలెను.

దరఖాస్తుదారులు 18.8.2025 వ తేది నుండి 26.8.2025వ తేది సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.. ఈ దరఖాస్తులను 28.08.2025 వ తేదీన కలెక్టర్ సమక్షంలో డ్రా తీయబడుతుంది. బార్ కు నాలుగు అప్లికేషన్లు కంటే ఎక్కువ వేసిన దానికి మాత్రమే డ్రా తీయబడును. గతములో ఉన్న ఉదయం 11.00 గంటల నుండి రాత్రి 11.00 గంటల వరకు మాత్రమే ఉన్న సమయమును మార్చి ఇప్పుడు ఈ బార్ ఉదయం 10 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు (14 గంటలు) పనిచేయవచ్చు, దీనివల్ల అదనంగా 3 గంటల గరిష్ట వ్యాపార సమయం లభిస్తుంది. మరిన్ని వివరముల కొరకు చింతలపూడి ఎక్సైజ్ కార్యాలయములో ఫోన్ నెంబర్ 9440902428, 9951873261 ద్వారా సంప్రదించవచ్చునని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి .అశోక్ తెలిపినారు.

ఈబార్నోటిఫికేషన్గురించిఎక్సైజ్ కార్యాలయములో మద్యం వ్యాపారులకు వివరించడం జరిగింది.

## హుజురాబాద్ లో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి శోభాయాత్ర. ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐ కరుణాకర్.

జనసముద్రం న్యూస్ 19 ఆగస్ట్
ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండల ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ, త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమినీ పురస్కరించుకొని ప్రతిమను 16 వ తేదీన హుజురాబాద్ విద్యానగర్ టెట్రా స్కూల్ వద్ద ప్రతిమ ఉంచి నిత్య పూజలు చేసి 4వ రోజు 19వ తేదీ ఊరేగింపు చేయడం జరిగింది. 4వ రోజు శ్రీ కృష్ణ ప్రతిమను ఊరేగింపు కొలువు ప్రాంగణం నుండి హుజురాబాద్ పురవీధుల్లో తిరిగి మంటపం వద్దకు పల్లకి సేవ చేసి ప్రతిమ కొలువు తీరే ప్రాంగణం వరకు శ్రీ కృష్ణ ప్రతిమను మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 వరకు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా చేయడం జరిగింది. ఉదయం పూజా కార్యక్రమాల

అనంతరం అన్న ప్రసాద వితరణ చేసి శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం పట్టణ పురవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది . భగవద్గీత శ్లోకల ఉచ్చారణ తో భక్తులు పరవశించి ఊరేగింపు కార్యక్రమంలో చాలా ఇష్టంగా పాల్గొన్నారు. పట్టణ వాసులు భక్తులు కలిసి కోలాట నృత్యాలు చేసి చాలా గొప్ప కార్యక్రమము అని ఇందులో పాల్గొనడం మా అదృష్టమని తెలియజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమిలోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం మోక్షము నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి





రోజు అనగా శ్రీకృష్ణ పక్షంలో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీకృష్ణుడు జన్మించడం శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానమును ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు అమావాస్యలో చీకటికి పోతాడు అంటే జన్మలోకి వెళ్తాడు అని అర్థం అందుకే శ్రీకృష్ణుడు పౌర్ణమి అమావాస్యలకి మధ్యలో ఉన్న అష్టమినే ఎంచుకొని జగద్గురువుగా పుట్టడం జరిగింది జ్ఞాన అజ్ఞానములకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని జ్ఞానం నేర్చుకోవాలని ఈ సందర్భంగా హుజూరాబాద్ శాఖ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హుజూరాబాద్ సీఐ కరుణాకర్ పూజాకార్యక్రమం చేసి పల్లకి సేవలో పాల్గొని సీఐ మాట్లాడుతూ చాలా గొప్ప కార్యక్రమము ఇందులో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని శ్రీకృష్ణ భగవానుడు తెలిపిన భగవద్గీత జ్ఞానం అందరూ తెలుసుకొని ఆచరించి సన్మార్గంలో ప్రయాణించాలని తద్వారా మంచి సమాజం నిర్మాణం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ అధ్యక్షులు బనాల రవీందర్ రెడ్డి ,ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి లక్షట్ పేట్ శాఖ అధ్యక్షులు రసబత్తుల రాజ,స్రవంతి,రాకేష్ , మోక్షజ్ఞ, ఋషి, సంతోష్, రిపోర్టర్ శ్రీరామోజు సతీష్ చారి, రిపోర్టర్ కందుకూరి మహేష్ చారి, గోపికృష్ణ, తిరుపతి చారి, రాంబాబు,కుమారస్వామి,రామస్వామి,రాహుల్,సంతోష్, సాయి ,శ్రవణ్, నరేష్, శ్రీదేవి, జ్యోతి, పద్మ, ప్రియాంక, సరిత, దివ్య, చంద్రవ్వ,భక్తులు

కాలనీవాసులు పట్టణ ప్రజలు తదితరులు ఊరు ఎరిగింపు కార్యక్రమములో పాల్గొన్నారు.

## మండల ఎఫ్ ఎల్ ఎమ్ - టి ఎల్ ఎమ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

జనసముద్రం న్యూస్ ఆగస్టు 19
నల్గొండ జిల్లా దేవరకొండ

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల ఫ్లమ్.ఎఫ్ ఎల్ ఎమ్.టి ఎల్ ఎమ్. మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన అభ్యాస్యన సామగ్రి ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్థవంతంగా బోధన అందుతుంది అని అన్నారు.

ఉపాధ్యాయులు మేళాను నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు.అనంతరం ఉపాధ్యాయుల





ప్రదర్శనలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

అనంతరం ఎమ్మెల్యే ఉపాధ్యాయుల బృందం వారు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధసంఘాల నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు,మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యూఐ.

నాయకులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి -డిపిఓ రాజ్యలక్ష్మి

**- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి -డిపిఓ రాజ్యలక్ష్మి**
**- పంచాయతీల్లో చెత్త సేకరణ, స్వామిత్వ కార్యక్రమంపై కడప డిపిఓ పరిశీలన గ్రామ పరిశుభ్రత పౌరులందరి బాధ్యత**

ఒంటిమిట్ట,జనసముద్రం న్యూస్,ఆగస్టు 19:

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు డిపిఓ రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు ఒంటిమిట్టమండలంలోపంచాయతీలలోమంగళవారం పరిశుభ్రతా కార్యక్రమాలు, స్వామిత్వ పథకం అమలు పరిస్థితిని తెలుసుకునేందుకు జిల్లా డిపిఓ రాజ్యలక్ష్మి ప్రత్యేక పర్యటన చేపట్టారు.

ఈ సందర్భంగా గంగపేరూరు, చిన్నకొత్తపల్లి, ఇబ్రహీంపేట గ్రామాలను సందర్శించి స్థానిక పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.

డిపిఓ మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సేకరణ రోజువారీగా పకడ్బందీగా జరగాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సకాలంలో సేకరించే విధంగా కూలీలు, వాహనాలు, డస్ట్బిన్ల వినియోగం సమర్థవంతంగా ఉండాలని





ఆదేశించారు. పరిశుభ్రత ఉంటేనే ప్రజలు ఆరోగ్యవంతంగాజీవిస్తారని,వ్యాధులనుఅరికట్టడంలో శుభ్రత కీలకమని గుర్తుచేశారు.

అలాగే స్వామిత్వ కార్యక్రమంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ పథకం కింద పంచాయతీలలోని ప్రతి ఇంటికి కొలతలు వేసి, వాటి ఆధారంగా ప్రాపర్టీ కార్డులను యజమానులకు అందజేస్తామని తెలిపారు. దీని వలన గ్రామ ప్రజలకు ఆస్తులపై న్యాయబద్ధమైన హక్కులు లభిస్తాయని, ఆస్తి వివాదాలు తగ్గి గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ సెక్రటరీలు, సచివాలయంలోని ఇంజనీర్లు కలిసి సమన్వయంతో నిర్వహించాలని సూచించారు.

ప్రజలతో మాట్లాడిన డిపిఓ "గ్రామ పరిశుభ్రత కేవలం పంచాయతీ బాధ్యత కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, నిర్ణీత ప్రదేశాల్లో వేస్తే గ్రామం శుభ్రంగా ఉంటుంది. పరిశుభ్రత పాటిస్తేనే శుభ్ర గ్రామం-ఆరోగ్య గ్రామం సాధ్యమవుతుంది. అదే విధంగా స్వామిత్వ పథకం ద్వారా మీకు అందించే ప్రాపర్టీ కార్డులను భద్రపరచుకోవాలి" అని సూచించారు.

ఈ పర్యటనలో ఈ ఓ పి ఆర్ డి ప్రసాద్, గంగపేరూరు పంచాయతీ కార్యదర్శి సౌజన్య, సాలాబాద్ పంచాయతీ కార్యదర్శి చంద్ర తదితరులు పాల్గొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తే చెత్త సేకరణ, స్వామిత్వ పథకాలు సమర్థవంతంగా అమలవుతాయని డిపిఓ స్పష్టం చేశారు.

## అనాధికార గృహ సర్వే చేస్తు ప్రజలను ఇబ్బంది పెడుతున్న చిట్టెంపాడు సెక్రటరీ

జనసముద్రం న్యూస్.ఆగస్టు తేది 19



అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం, చిట్టెంపాడు పంచాయతీ సెక్రటరీ కృష్ణ కుమారి చిట్టెంపాడు గ్రామంలో అనాధికార సర్వే చేస్తు గ్రామస్తులను ఆందోళనకు గురించేస్తుంది.ఈ విషయమై సెక్రటరీ కృష్ణ కుమారిని గ్రామస్తులు అడగగా నాకు పంచాయతీ రాజ్ శాఖ నుండి ఆదేశాలు వచ్చాయని,గ్రామస్తులు కలిగియున్న కేవలం ఇంటి స్థలములను కొలిచి,ఇంటికి ఆనుకొని ఉన్న కాళీ స్థలమును గ్రామకంఠంగా నమోదు చేస్తామని,వారు ఎంత స్థలములో ఉంటున్నారో అంతే స్థలముకు ఇంటి పన్ను ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ సర్వేకు స్పందించిన గ్రామస్తులు మా స్థలాలు గ్రామకంఠంలో కలపడం ఏంటని,జిల్లాలో ఎక్కడ లేని సర్వే మీరే ఎందుకు చేస్తున్నారని,మీకంటే సీనియర్ల ఇక్కడ పనిచేసారని,ఎవరితో మాకు ఎటువంటి ఇబ్బందుకు కలగలేదని,ఇప్పుడు మీ వలనే ఇబ్బందులు ఎదురౌతున్నాయని తక్షణమే ఎంపీడీవో ,కలెక్టర్,పివో గారు స్పందించి ఈ సర్వే ఆపాలని,ఎవరికీ ఇ చ్చే ఇంటి పన్ను వారికి ఎప్పటిలాగే ఇవ్వాలని హెచ్చరించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ మీరొచ్చి దాదాపు నాలుగు సంవత్సరాలు అవుతున్న ఎక్కడ అభివృద్ధి జరగలేదని,ప్రజలను ఇబ్బందులకు గురిచేసే పనులను మాని, గ్రామపంచాయతీ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని గ్రామస్తులు సూచించారు.

## పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ నిర్వహించిన ఆర్కే సేవా ఫౌండేషన్







జనసముద్రం న్యూస్ ఆగస్టు 19 నల్గొండ జిల్లా.దేవరకొండ

దేవరకొండ. ఏ ఎస్ పి.మౌనిక.సూచనల మేరకు పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో మహిళ పోలీసుల కు సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం ను ఆర్కే సేవా ఫౌండేషన్ ఉప అధ్యక్షులు కరాటే మాస్టర్ శ్రీను ఈ రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ పాల్గొని. ఎస్ ఐ మౌనిక. ఎస్ ఐ.సాలకమ్మ.గారిని కృతజ్ఞతలు తెలిపి, వారి సమక్షంలో ఇటీవల విడుదల అయిన కూలి సినిమాలో ఫైటర్ పేరు తెచ్చుకున్న జాగటి ఆకాష్ మరియు ఇండియా నేపాల్ టి20 క్రికెట్ టోర్నమెంట్లో ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు పొందిన వెంకటేష్ ను సన్మానం చేయడం జరిగింది. అనంతరం ట్రైనింగ్ వచ్చిన మహిళా పోలిసుల కు ఫౌండేషన్ వారు పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, ఉమేర్,మాకబుల్, టీ ప్రతాప్,గుండాల వెంకట్,అంజి,శివ రామరాజు, కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

జనసముద్రం న్యూస్ ఆగస్టు 19.నల్గొండ. దేవరకొండ

నాగార్జున సాగర్ పట్టణానికి చెందిన ముద్దుకూరి రాంబాబు తండ్రి సుబ్బారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా నేడు వారి స్వగృహంలో సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్



గౌడ్,నాయకులు గోపాల్ రావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



జనసముద్రం న్యూస్ వెంకటాపురం ఆగస్టు 19

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో స్పందన ఫోటో & వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 186 సంవత్సరం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని వెంకటాపురం మండల కేంద్రంలోని సంగీత స్టూడియో లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళీ అర్పించి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడు, వెంకటాపురం మండలాల ఫోటోగ్రాఫర్స్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు మండలాల అధ్యక్షులు చంద్రకళ, ప్రధాన కార్యదర్శి రాగం సాంబశివరావు, కుప్ప సాంబశివరావు, వంకాయల రాము,పానెం సతీష్, చిట్యాల రవీందర్, ప్రసాద్, రంజిత్, కిషోర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి యువ నాయకుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి





చిన్నమండెం జనసముద్రం న్యూస్ ఆగస్ట్ 19

మంగళవారం రోజు మధ్యాహ్నం మండలంలోని చాకిబండ గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నందు శ్రావణమాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి కుమారుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి... ఈ కార్యక్రమంలో మండిపల్లి అభిమానులు మరియు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జోరు వాన కూడా లెక్క చేయకుండా నియోజకవర్గం అభివృద్ధి కోసం గొడుగు చేత పట్టి సచివాలయంలో ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ పరుగులు



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు 19**

మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఐదు బ్లాక్ లలో ఉన్న వివిధ శాఖల మంత్రులను, శాఖాధిపతులను కలిసి చింతలపూడి నియోజవర్గ అభివృద్ధి సంబంధించి ఆ శాఖల ద్వారా రావలసిన పథకాలు నిధులు సమకూర్చాల్సించిందిగా కోరారు, నియోజకవర్గ అభివృద్ధి పై శాసన సభ్యుల వారికీ ఉన్న కమిట్మెంట్ పై శాఖధిపతులు సానుకూలంగా స్పందించారు.

## ఆంజనేయపురం వద్ద పట్టుబడ్డ ఎర్ర చందనం స్మగ్లర్

- ఆంజనేయపురం వద్ద వాహన తనిఖీల్లో పట్టుబడ్డ 20 ఎర్రచందనం దుంగలు రెండు కార్లు స్వాధీనం
- ఒక స్మగ్లరు అరెస్టు
- లోపల స్మగ్లర్ల హ్యాండ్ ఉందేమో.. అనుమానంతో కుబీ లాగుతున్న స్టార్ స్పోర్ట్స్

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఆగస్టు 19 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలోని కరకంబాడీ–మామండూరు మార్గంలో ఆంజనేయపురం వద్ద వాహనాల తనిఖీల్లో 20 ఎర్రచందనం దుంగలు పట్టుబడగా, రెండు కార్లు స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లరును మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి వినోద్ కుమార్ టీమ్ సోమవారం రాత్రి నుంచి మామండూరు రోడ్డులో వాహన తనిఖీలు




చేపట్టారు. మంగళవారం తెల్లవారుజామున రెండు కార్లు వేగంగా వస్తుండగా, అడ్డుపడి ఆపారు. ఒక వాహనం లోని డ్రైవర్ పారిపోగా మరో వ్యక్తిని పట్టుకున్నారు.

వాహనాలు తనిఖీ చేయగా, వాటిలో 20 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వ్యక్తిని కర్నాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి గా గుర్తించారు. దుంగలు, వాహనాలతో సహా పట్టుబడిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పేదలకు అన్నదానం చేయడంలో ఉన్న తృప్తి మరెందులోనూ లేదు



**రాయచోటి, జనసముద్రం న్యూస్ ఆగస్టు 19**

రాయచోటి మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ను మంగళవారం మధ్యాహ్నం టిడిపి నాయకులుడాక్టర్మండిపల్లిలక్ష్మీప్రసాద్రెడ్డిపరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు 05 రూపాయలకే భోజనం అందించాలనే సదుద్దేశంతో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని

- డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి
- రాయచోటి మార్కెట్ యార్డులో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

పేర్కొన్నారు. మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్... ఈ అన్నా క్యాంటీన్లకు సహకారం అందిస్తూ పేదలకు ఉచితంగా భోజన సౌకర్యం కల్పిస్తోందన్నారు. ఈ ట్రస్టు ద్వారా రాయచోటి లోని రెండు అన్నా క్యాంటీన్ కు ప్రతినెల దాదాపు 3 లక్షల రూపాయలు సహకారం అందిస్తూపేదలకు ఉచితంగా అన్నదానం చేస్తోందన్నారు. పేదలకు ఉచితంగా అన్నదానం చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ కలగదని ఈ సందర్భంగా మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచులు జిలాని భాష, బాబు రెడ్డి టిడిపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## లక్కిరెడ్డిపల్లె ప్రజలకు కార్యకర్తలకు, అందుబాటులో యనమల మదన్మోహన్





**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ ఆగస్టు 19**

లక్కిరెడ్డిపల్లె మండలం ఉదయం 10 గంటల నుండి లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండి, పార్టీ కార్యకర్తలతో మమేకమై, వారి సమస్యలను వింటూ..

చిన్నచిన్న సమస్యలను ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తు లక్కిరెడ్డిపల్లి మండలక్లస్టర్కన్వీనర్ మరియు టిడిపి యువ నాయకులు యనమల మదన్మోహన్ ప్రజల ద్వారా అర్జీలు తీసుకుని, వారి సమస్యలుతెలుసుకుని అధికారులతో మాట్లాడి సమస్యలు తీర్చినమదన్మోహన్ ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

## గోకవరం లో ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**గోకవరం జనసముద్రం న్యూస్ ఆగస్టు 19**

గోకవరం మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శాంతిబాబు ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ది గోకవరం ప్రెస్ క్లబ్ భవనంలో మండల ఫోటోగ్రాఫర్స్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ జాక్విస్ మండ్ డాగురె జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఫోటో గ్రాఫర్స్ మాట్లాడుతూ ప్రతి ఫోటోగ్రాఫర్ ఫోటోగ్రఫీలోని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్నిఅందిపుచ్చుకోవాలని,యూనియన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయసహకారాలు అందించి,అందరూ ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కస్టమర్స్ తో సొంత బంధువులుగా కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్స్ బాలు స్టూడియో బాలు, సూరిబాబు, అరసాల మోహన్, గంధం బుజ్జి, తోలేటి రామ్ ప్రసాద్ లను ఎస్పీ పిక్సెల్స్ పవన్ చేతుల



మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం ఫోటోగ్రాఫర్స్ సన్నపు శాంతి బాబు, వైస్ ప్రెసిడెంట్ శివ, మాజీ ప్రెసిడెంట్ పల్లెల కొండలు, సెక్రెటరీ లావరాజు, మాజీ సెక్రెటరీ సతీష్,జాయింట్ సెక్రెటరీ రత్నరాజు, మాజీ ట్రెజరర్ స్టూడియో రాజ్, గౌతమ్ స్టూడియో సతీష్, కార్తికేయ స్టూడియో, అసోసియేషన్ కార్యవర్గం మరియు గోకవరం మండల ఫోటోగ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జాతీయ బిసి వెల్ఫేర్ అసోసియేషన్ సెమినార్ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా బీసీ జిల్లా అధ్యక్షులు పి.బి లక్ష్మీ ప్రసన్నకుమార్




**జనసముద్రం బంగారుపాళ్యం ఆగస్టు 19**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాలెం మండలం జిల్లా బిసి అధ్యక్షులు పి.బి లక్ష్మి ప్రసన్న కుమార్ ఢిల్లీలో నేషనల్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సెమినార్లో జనాభా నిష్పత్తి పరంగా బీసీ లకు రిజర్వేషన్లు కనీసం 50% శాతం కల్పించాలని , కేంద్రం లో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని,బీసీ ఉద్యోగులకు ప్రమోషన్స్ కల్పించాలని , న్యాయమైన రిజర్వేషన్లు డిమాండ్స్ వెంటనే అమలు చేయాలని, మేమెంతో మకాంత రిజర్వేషన్స్ ఉండాలని ఢిల్లీలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఇంచార్జ్ నూకానమ్మ, సౌత్ ఇంచార్జ్ షణ్ముగం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్ లో తమవంతుగా రాజ్యసభ సభ్యులు మరియు పార్లమెంట్ సభ్యులు ఇతరులు తరలి వచ్చి సంఘీభావం తెలిపారు ఇందులో భాగంగా ఎంపీ లు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, బీధమస్థాన్, అంబికా లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, కేశినేని చిన్ని, రవిచంద్ర, నాగరాజు, దగ్గుమళ్ళ ప్రసాద్, రిటైర్డ్ ఐపీఎస్ ప్రవీణ్, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్పీకర్ గా పనిచేసిన సురేష్ రెడ్డి ప్రత్యేకంగా వచ్చి తన సంఘీభావం తెలియజేశారు .ఈ సెమినార్ లో చిత్తూరు జిల్లా అధ్యక్షులు పిబి లక్ష్మీప్రసన్న కుమార్ మాట్లాడుతూ డెల్లీ సెమినార్ కు తరలి వచ్చి బీసీ లకు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు

## డిజిటల్ అసిస్టెంట్ లు అధికారులును నియమించండి.

- మల్లన్నూరు ,వడ్డె పాలెం సచివాలయం లకు డి.ఎ.లు లేరు.
- తీవ్ర ఇకట్లులులో ఆ పంచాయతీ ప్రజలు.
- అనంత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు ఆగ్రామస్తులు ఫిర్యాదు.

**కుందుర్పి, ఆగస్టు 19 ,జనసముద్రం న్యూస్:**

మండలపరిధిలోనిమలయనూరుగ్రామపంచాయతీల ోని మలయనూరు– ఒకటి, వడ్డేపాళ్యం –టు, గ్రామ పంచాయతీసచివాలయాలు వెలిసాయి.

మంగళవారం మండలం గ్రామపంచాయతీలో గ్రామ సచివాలయాలకు డిజిటల్ అసిస్టెంట్,డి.ఏ, అధికారులు ఇప్పటివరకు లేరని ,వెంటనే రెండు పోస్టులు నియమించాలని కలెక్టర్ డాక్టర్, వినోద్ కుమార్ వినతి పత్రాన్ని తంతి తపాలా కార్యాలయం ద్వారా ఆ గ్రామస్తులు సమర్పించారు.

ఈ క్రమంలోనే ఈ రెండు గ్రామ సచివాలయాలకు



డిజిటల్ అసిస్టెంట్ అధికారులు పోస్టులు ఖాళీ పడ్డాయి. దీంతో ఆ గ్రామపంచాయతీలోని ఐదు గ్రామాలు,మలయనూరు,శీగలపల్లి , సినిమాజ్జనపల్లి, శీగల పల్లి ,గ్రామాల ఇబ్బందులు ను ప్రజలు ఎదుర్కొంటున్నారని ఆ గ్రామస్తులు శ్రీనివాసులు, ఈరన్న, మంగళవారం విలేకరులతో వాపోయారు. రైతులు, ఆ గ్రామ ప్రజలు కు అవసర నిమిత్తం వన్ బి, అడంగులు, ముటేషన్ ,కులం, ఆదాయం, సర్టిఫికెట్లు, ఇతరత్రా పనులు కోసం ఎనిమిది కిలో మీటర్లు దూరంలో మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయంను సందర్శించాల్సి ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ గ్రామపంచాయతీలో 5,000లు గ్రామ జనాభా పైచిలుకగా కలదు.

ఈ విషయం స్థానిక ఎంపీడీవో లక్ష్మి శంకర్ దృష్టికి తీసుకెళ్లామని ఆ గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్, వినోద్ కుమార్ వెంటనే స్పందించి మలయనూరు, వడ్డేపాళ్యం గ్రామ సచివాలయం ,డిజిటల్ అసిస్టెంట్ అధికారులు నియమించేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతనైన వుంది.

## బిక్కవోలు మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,ఆగస్ట్:19**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ఆంధ్ర షిర్డీ సాయి కళ్యాణ మండపంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బిక్కవోలు మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్ని, అసోసియేషన్ అధ్యక్షులు మరుకుర్తి అశోక్, సెక్రటరీ రఘు మరియు అసోసియేషన్ సభ్యుల ట్రెజరర్ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు, శ్రీను, ఉప కార్యదర్శి, కృష్ణారెడ్డి తో ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం యూనియన్ లో ఉన్న సీనియర్ ఫోటో గ్రాఫర్స్ పల్లి సతీష్ రెడ్డి, రమణ, కిరణ్ లు సత్కారం చేశారు.అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డి కి, అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమంత్ ని యూనియన్ సభ్యులు సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.

ప్రధానంగా ఫోటోగ్రఫీ దాదాపు 200 సంవత్సరాల నుంచి అనేక పెను మార్పులు సంభవించాయని .గతంలో ఒక ఫోటోగ్రాఫ్ తీసిన తర్వాత చూడాలంటే చాలా సమయం తీసుకునే పరిస్థితి ఉండేదని, కానీ ఈనాడు ఆ విధంగా కాదు ఒక్క సెకన్ లోనే తీసిన ఛాయాచిత్రం ఎలా ఉంది అనేది మనం చూసే వెసులుబాటుకల్పించడంజరుగుతుందన్నారు,

ఫోటోగ్రఫీలో అనేక మార్పులు రావడం జరిగిందని, ఈ మార్పులకు అనుగుణంగా ఫోటోగ్రఫీ వృత్తిని నమ్ముకుని చాలామంది జీవనం సాగించడం జరుగుతుందని,ఇటీవల మొబైల్స్ లో ఏదైతే ఫోటోలు తీసుకునే అవకాశం ఉందో దాని వలన ఫోటోగ్రాఫర్స్ కు జీవన ఉపాధి దెబ్బతీసే పరిస్థితి ఏర్పడిందని, ముఖ్యంగా ఫోటోగ్రాఫర్స్ ఎన్నో ప్రయశాలు పడి తీయడం జరుగుతా ఉంటుందని సాధారణంగా ఫంక్షన్లో గాని, ఏ శుభకార్యాలు అయినా,అశుభకార్యాలు అయినా వీడియో

చిత్రీకరించడం కానీ, ఫోటోలు తీయడం గాని వారికి ఎంతో శ్రమతో కూడుకొని ఉన్న పరిస్థితిని,శుభ కార్యక్రమాలలో ముహూర్తాలు అర్ధరాత్రి పూట తెల్లవారుజామున రావడంలో అక్కడ వారంతా చాలా చమటోర్చి ఆ కార్యక్రమాలను చేయాల్సిన పరిస్థితి ఉందని,ఆశ్రమకుతగ్గఫలితాన్నివారుఅనుభవిస్తున్నారా లేదా అనేది ఒక ఇంత ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితి నేడు సమాజంలో చూస్తా ఉన్నామని,ఇవాళ ఎవరైతే శుభ కార్యక్రమాలను నిర్వహిస్తా ఉన్నారో వారికి ఫోటోగ్రఫీ అనేది ఒక ఎంత భారంగా అయినది కానీ అంత ప్రతిఫలం సహజంగా ఆ వృత్తిలో ఇన్వాల్వ్ అయినా ఫోటోగ్రాఫర్స్ కి దక్కుతుందా లేదా అని ఒక ప్రశ్నగా మారిందని, 1986 లో వరదలు వచ్చినప్పుడు ఆ రోజు ఏదైతే మండపేట లో ఒక ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఆ వరదలలో ఏడిద బ్రిడ్జి దగ్గర వారు ఆ ప్రవాహంలో కొట్టుకుపోవడంజరిగిందని,ఇటువంటిప్రమాదకరమైన పరిస్థితిని ఎదుర్కొంటూ వృత్తిని నిర్వహించే వారందరికీ తప్పనిసరిగా భద్రత కావాలని ఆ భద్రతను తీసుకునే విధంగా ఈ సంఘ సభ్యులందరూ కృషి చేయాలన్నారు,

మీకు ఏ విధమైన సహాయ,సహకారాలు ప్రభుత్వం ద్వారా కావలసి వచ్చిన మేము తప్పనిసరిగా మీకు ఆ విషయంలో మా వంతు సహకారం అందివ్వడం జరుగుతుందన్నారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికిఅభినందనలు,శభాకాంక్షలుతెలియజేశారు ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం ఎన్డీఏ నాయకులు, బలభద్రపురం ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు,బిక్కవోలు మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,స్టేట్ నాయకులు, పోసిన వీరేంద్ర, యూనియన్ జిల్లా యూనియన్ మరియు రంగంపేట, అనపర్తి, పెద్దపూడి, రాయవరం మండలాల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ పనుల భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించాలి-జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

**జనసముద్రం న్యూస్ ఆగష్టు, 19 : ఏలూరు జిల్లా ప్రతినిధి ఏలూరు,**

పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల కోసం అమలు చేస్తున్న ఆర్ అండ్ ఆర్ పనులకు సంబంధించి భూ సేకరణ ను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టరేట్ నుండి పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ భూ సేకరణ, జాతీయ రహదారుల భూసేకరణ, తదితర అంశాలపై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి తమ భూములు అందించిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి లో భాగంగా భూమికి భూమి, ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణం, తదితర పనులకు గాను ఏలూరు జిల్లాలో మిగిలిఉన్న భూసేకరణ పనులను వెంటనే పూర్తిచేయాలని, తాడిపూడి ఎత్తిపోతల పథకం భూసేకరణ కూడా పూర్తిచేయాలన్నారు.




బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాలలో భూసేకరణ కు అవసరమైన భూమిని వెంటనే గుర్తించాలన్నారు. భూసేకరణ కోసం భూమిని గుర్తించిన తర్వాత ఆయా గ్రామాలలో రైతులతో ఆర్డీవో, డిఎస్పి అధికారులు చర్చించి వారి సమక్షంలోగ్రామసభలునిర్వహించాలని సూచించారు. భూములకు పరిహారాన్ని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రైతులకు చెల్లించటానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణ స్నేహపూరిత వాతావరణంలో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా అధికార యంత్రాంగం వ్యవహరించాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సూచించారు.

జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న,ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఐటిడిఏ అపూర్వ భరత్, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, స్పెషల్ కలెక్టరు యస్.సరళ వందనం,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు,తహాశీల్దార్లు, డిప్యూటీ తహాశీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమాచార శాఖ,ఏలూరు జిల్లా, ఏలూరు వారిచే జారీ చేయబడినది

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం,ఆగస్టు 20.2025

# తొలిసారిగా లక్ష్మీనరసింహుని పవిత్రోత్సవాలు ప్రారంభం.




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు19 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రధాన ఆలయానికి దత్తత దేవాలయంగాఐఏఎస్జగన్నాధపురంలో విరాజిల్లుతోంది. ప్రతి ఏటా కళ్యాణ మహోత్సవాలు ,మహాశివరాత్రికి సుదర్శనమహాహోమాన్ని నిర్వహించడం జరుగుతుంది. తొలిసారిగా పవిత్రోత్సవాలు జరిపేందుకు దేవస్థానం నిర్ణయించింది.

సుందరగిరిపై శ్రీ లక్ష్మీనరసింహుని దివ్య పవిత్రోత్సవాలు మంగళవారం ఘనంగా దివ్య పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు ముందుగా అర్చకులు ఆలయ యాగశాలలో స్వామి అమ్మవార్ల వస్తవమూర్తులను ఉంచి విశేషంగా అలంకరించారు పవిత్రాలను ఉంచి పూజలు జరిపారు మేళతాళాల నడుమ అర్చకులు నవధాన్యాలను పాలికల్లో పోసి అంకురార్పణ పూర్తి చేశారు .

అనంతరం మండపారాధన శాస్త్రోక్తంగా జరిపారు.

# జిల్లాలో సరిపడా ఎరువుల లభ్యత ఉంది

- ఎరువుల కొరత లేదని రైతులకు తెలియజేయాలి
- అన్నదాత సుఖీభవ అర్హత కలిగిన ప్రతీ రైతుకు అందాలి- వ్యవసాయాధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్

**జనసముద్రం న్యూస్ ఆగష్టు, 19: ఏలూరు జిల్లా ప్రతినిధి,**

జిల్లాలో సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరత లేదన్న విషయాన్నీ ప్రతీ రైతుకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయాధికారులను ఆదేశించారు.

ఎరువుల లభ్యత, అన్నదాతా సుఖీభవ అంశాలపై జిల్లాలోని వ్యవసాయాధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ సీజన్ కు అవసరమైన ఎరువులు, డిఏపి నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరతా లేదన్న విషయాన్నీ గ్రామా స్థాయిలోని వ్యవసాయాధికారులురైతులకుతెలియజేయాలన్నారు. జిల్లాలో ఎరువులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎవరైనా డీలర్లు ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ చేసినా, అధిక ధరలకు అమ్మినా వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.

అన్నదాతా సుఖీభవ పథకంలో పెండింగ్ ఉన్న రైతుల ఈ కెవైసి వెంటనే పూర్తిచేయాలని, రైతులనుండిఅందినఅభ్యంతరాలపైవెంటనేచర్యలుతీసుకోవాలన్నారు. వెబ్ లాండ్ లో తప్పుగా నమోదు అయిన ఆధార్ రైతులు పేరు సరిచేయడం మరియు



చనిపోయిన రైతుల భూమి వారి కుటుంబంలో మ్యూటేషన్ సమస్యలను వెంటనే పరిష్కరించి అర్హత కలిగిన ప్రతీ రైతుకు అన్నదాత సుఖీభవ లబ్ది పొందేలాచర్యలుతీసుకోవాలనివ్యవసాయఅధికారులను కలెక్టర్ ఆదేశించారు. (జిల్లా సమాచార శాఖ, ఏలూరు జిల్లా, ఏలూరు వారిచే జారీ చేయబడినది)

# నకిలీ మద్యాన్ని తయారుదారులను పట్టుకున్న ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు



**జనసముద్రం న్యూస్,ఆగస్టు19 ఏలూరు జిల్లా ప్రతినిధి :**

జంగారెడ్డిగూడెం మండలం వేగవరంలో నకిలీ మద్యం కలకలం నకిలీ మద్యాన్ని తయారుచేసి బెల్టు షాపులకు అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ వేగవరానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు గత కొంతకాలంగా నకిలీ మద్యం తయారుచేస్తున్నట్టు వెల్లడించిన అధికారులు 99 బ్రాండ్ మద్యం బాటిల్లను షాపులో కొనుగోలు చేసి దానిలో 30 ఎంఎల్ లిక్కర్ను బయటకు తీసి కొనుగోలు చేసిన క్యాప్ లతో సీల్ తయారీదారుల వద్ద నుండి 20వేల మద్యం బాటిళ్ల క్యాపులు, సుమారు 600కు పైగా కాళీ మద్యం ఓ ఏ బి బాటిళ్లు స్వాధీనం అలాగే 96 నకిలీ మద్యం బాటిళ్లు తయారీదారుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న అధికారులు పాల్గొన్నారు

# ద్వారకాతిరుమల స్వామి వారిని దర్శించుకున్న ఆధ్యాత్మిక వేత్త



**జనసముద్రం న్యూస్,ఆగస్టు 19 ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖపుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త రాధా మనోహర్ దాస్ దర్శించుకున్నారు.

ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామివారి మహత్యం స్థల పురాణాన్ని తెలియజేశారు. తదుపరి ఆలయానికి తగు సూచనలు చేశారు. అందులో కొన్ని ఆలయంలో భక్తులు విడిచే చెప్పులకు రుసుము, సెల్ ఫోన్లు భద్రప రచుటకు రుసుము, భక్తులు వెంట వచ్చే బ్యాగులు భద్రపరచుటకు రుసుము వసూలు చేయడం బాధాకరంగా ఉందని ఆయన అభ్యంతరం తెలియజేశారు. పూర్వం హిందూ దేవాలయలను దర్శించుకోవాలంటే జిజియా పన్ను కట్టేవారని ఇప్పటికే అలాగే అదే కొనసాగటం జరుగుతుందని మన దేవాలయాల్లో ఇలా జరగడం దీనివల్ల హిందూ భక్తులు వేరే మతాలకుమగ్గుచూపుతున్నారని ఆయనతెలియజేశారు. సామాన్య భక్తులకు కూడా దర్శనానికి నిర్ణీత రుసుము ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. దీన్ని ఎండోమెంట్ దృష్టికి కూడా తెలియజేస్తానని ఆయన పేర్కొన్నారు.

# టిడిపి మండల కన్వీనర్ పిల్లా అర్జునసారథి(చంటి బాబు) ను ఘనంగా సత్కరించిన టిడిపి నాయకులు



**గోకవరం జనసముద్రం న్యూస్ ఆగస్టు 19**

నూతనంగా గోకవరం మండల టిడిపి కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించినటువంటి పిల్లా అర్జున సారధి (చంటిబాబు)సత్కరించిన గోకవరం టిడిపి నాయకులు. కన్వీనర్ తో పాటు మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ నూ ఇరువురికి సాలువాలు కప్పి పూలమాలతో సత్కరించడం జరిగింది. టౌన్ కన్వీనర్ పైలా శ్రీనివాసరావు స్వగృహం (మండల టిడిపి కార్యాలయం) నందు మంగళవారం నాడు ఏర్పాటుచేసిన

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ

జగ్గంపేట అభివృద్ధి ప్రదాత స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నూతన కమిటీని నియమించడం జరిగిందని, నూతన కమిటీకి మా అందరి మద్దతు ఉంటుందన్నారు. నూతన కమిటీ ప్రతి గ్రామాలలో స్థానిక నాయకులతో మమేకమై ముందుకు సాగుతున్నారని, ఇది మంచి శుభ పరిణామని,రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కష్టించిన ప్రతి ఒక్కరికి పార్టీలో పదవులు దక్కుతాయని ,ఒకరి తర్వాత మరొకరికి అవకాశం వస్తుందన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం సుపరి పాలన అందిస్తుందని, ఇది మంచి ప్రభుత్వమని నాయకులు తెలిపారు. రాబోవు రోజుల్లో టిడిపి పార్టీని మరింత బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయకులు ,జిల్లా స్థాయి నాయకులు ,నియోజవర్గ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# మానవతా సేవలు అత్యద్భుతం

- ప్రతి ఒక్కరిలో మానవతా విలువలు కలిగి ఉండాలి
- సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి
- మానవతా శాంతి ర్యాలీలో పాల్గొని ర్యాలీని ప్రారంభించిన అర్బన్ ఎస్ఐ విష్ణువర్ధన్, డిప్యూటీ తహాసిల్దార్ వంశీ రెడ్డి, రిటైర్డ్ విద్యాశాఖ అధికారి రెడ్డన్న





**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 19**

మానవతా సేవలు అత్యద్భుతమని,ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, ప్రతి ఒక్కరిలో మానవతా విలువలు కలిగి ఉండాలని కోరారు అర్బన్ ఎస్ఐ విష్ణువర్ధన్ డిప్యూటీ తహాసిల్దార్ వంశీ రెడ్డి రిటైర్డ్ విద్యాశాఖ అధికారి రెడ్డన్నలు. మానవత సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటిలో మానవతా సంస్థ చైర్మన్ అరమటి శివగంగ రెడ్డి అధ్యక్షులు అంకం జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్దా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఎస్ఐ విష్ణువర్ధన్.ఈ ర్యాలీలో మానవత కుటుంబ సభ్యులు, ప్రతిభ జూనియర్ కళాశాల యాజమాన్యం, ఆధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ర్యాలీ తహాసిల్దార్ కార్యాలయం,బస్టాండ్ కూడలి, కంసల్ వీధి, ఠాణా సర్కిల్ నేతాజీ కోడలి వరకు కొనసాగింది. నేతాజీ కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి మానవతా సంస్థ యొక్క ఉద్దేశాలు అమలు చేసే ఆశయాలు తదితర అంశాలు వివరిస్తూ ప్రతిజ్ఞ గావించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా ఆపదలలో ఉన్నవారికి మానవత సంస్థ వారు సహృదయంతో సేవలు అందించుచుండడం అభినందనియమన్నారు. శాంతి రథం,అంబులెన్స్, బాడీ ఫ్రెజర్ బాక్స్ ల తో పాటు విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడం, విద్యలో రాణించేలా వారిని ప్రోత్సహించడం, పర్యావరణాన్ని పరీక్షించేలా మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించేందుకు చర్యలు చేపట్టడం,ఉచిత వైద్యశిభిరాలు వంటి సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్నలను పొందుతున్న సేవా సంస్థ మానవతా సంస్థే అని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఆగస్టు 15 నుండి 22 వరకు మానవ సంస్థ వారు రాష్ట్ర వ్యాప్తంగా శాంతి ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈరోజు రాయచోటి పట్టణంలో మానవత సంస్థ కుటుంబ సభ్యులు, అధ్యాపకులు విద్యార్థులచే పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి, ర్యాలీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి కృష్ణమోహన్, అర్బన్ సి ఐ వెంకటాచలపతి, ట్రాఫిక్ సి కులాయప్ప ఆధ్వర్యంలో ఎస్ఐలు జహీర్, విష్ణువర్ధన్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి, అధ్యక్షులు అంకం జయచంద్ర రెడ్డి లు.ఈ ర్యాలీలో మున్సిపల్. డీఈ విజయ్కుమార్,గౌరవసలహాదారులు వెంకటరమణ, మానవత ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చింతంరెడ్డి వెంకట్రామి రెడ్డి,ఉపాధ్యక్షులు మురళి మోహన్,మేకల శివా రెడ్డి, బీఏ నాగయ్య,రామచంద్ర రెడ్డి,మాజీ అధ్యక్షులు గాండ్లపెంట ఖాదర్ బాషా, బోజనపు శివరామకృష్ణ,హరినాథ్ రెడ్డి,నరసింహ రెడ్డి, బసిరెడ్డి,రత్నం,పోలంరెడ్డి విల్వపతి రెడ్డి తదితర మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు....

# వేతనాలు పెంచాలని గ్రాడ్యుటి ఇవ్వాలని ఆగస్టు 21న దేశవ్యాప్తంగా ధర్నాలు చేయనున్న అంగన్వాడీలు



**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 19**

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని ఈ నెల 21న దేశ వ్యాప్తంగా చేపట్టనున్న బ్లాక్ డే లో భాగంగా ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని నిర్ణయించినట్లు అంగన్వాడీకార్యకర్తలు,ఆయాలసంఘాలుప్రకటించాయి. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్టీయూ అనుబంధ అంగన్వాడీసంఘాలన్నీ ఉమ్మడిగా నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటాయని ఆ సంఘాల ప్రధాన కార్యదర్శులు సుబ్బరావమ్మ,లలితమ్మ,జ్యోతి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ముస్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టీవల్ ఎస్జిఎచ్ ప్రాడక్ట్స్ మేళా

**చొప్పదండి(జనసముద్రం న్యూస్)ఆగస్టు 19 :**

పురపాలక సంఘం చొప్పదండి పట్టణ పరిధిలోగల వైశ్యా భవన్ యందు మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో ముఖ్య అతిదిగా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి సమక్షంలో వీది విక్రయదారుల ఫుడ్ ఫెస్టీవల్ మరియు ఎస్జిఎచ్ ప్రాడక్ట్స్ మేళా నిర్వహించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొని జ్యూట్ బ్యాగులు, సర్జికల్ మాస్కులు, చేనేత చీరలు, బ్లాసులు, లడ్డూలు, దక్షాలు, పిండి పదార్తాలు, పులిహోర మరియు రాగి జావా మొదలగు వాటిని కొనుగోలు చేసారు.

విక్రయదారులు మాట్లాడుతూ పెళ్లి మరియు ఏదేని శుభకార్యాలకు తినుబండారలను ఆర్డర్ పై సప్లై చేస్తామని తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్, మెప్మా TMC అనిత, జునియర్ సహాయకులు, వార్డు ఆఫీసర్లు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, ఎస్జిఎచ్ మెంబర్స్. వీది



విక్రయదారులు మెప్మా అర్పీలు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఒక రోజులో 40 వేల ఎయిర్ టెల్, 20 వేల జియో ఇంటర్నెట్ కనెక్షన్లలకు అంతరాయం చేసిన విద్యుత్ శాఖ

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 19**

మల్కాజిగిరి:- ఒకరోజు 40 వేల ఎయిర్ టెల్, 20 వేల జియో ఇంటర్నెట్ కనెక్షన్లు కట్ చేసిన ఘనత విద్యుత్ అధికారులదీ రామంతపూర్ విద్యుత్ శాఖ ఘటనకు ఇంటర్నెట్ కేబుల్ వైర్ లు కారణమంటూ కేబుల్ వైర్లను తొలగిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు కేబుల్ వైర్లను తొలిగించడంతో హైదరాబాద్లో ఇంటర్నెట్ సేవలకు తీవ్ర అంతరాయం టీజీ ఎస్పీడీసీఎల్ విచక్షణారహితంగా ఇంటర్నెట్ కేబుల్ ఫైర్ లను కట్ చేస్తుంది అంటున్న ఇంటర్నెట్ ఆపరేటర్లు

వేలాది మంది ఇంటర్నెట్ వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు అంటున్న ఎయిర్ టెల్, జియో ఫైబర్

రెండు గంటల్లో 40 వేల కంప్లైంట్లు వచ్చాయి అంటున్న ఎయిర్ టెల్, మాకు 20 వేల కంప్లైంట్లు వచ్చాయి అంటున్న జియో ఫైబర్

ఇంటర్నెట్ ఇప్పుడు ప్రతి ఒక్కరికి ప్రాథమిక అవసరం

విద్యుత్ శాఖ ఇంటర్నెట్ కేబుల్ లైన్ లను కట్ చేస్తే హైదరాబాద్ నగరానికి తీవ్ర నష్టం జరుగుతుంది - లెఫ్టినెంట్ జనరల్ డాక్టర్ ఎస్పీ కొచ్చర్ డైరెక్టర్ జనరల్ సి ఓ ఏ ఐ (సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా)



# గణేష్ ఉత్సవాలు అనుమతులు తప్పనిసరి నిబంధన ఉల్లంగిస్తే కఠిన చర్యలు ఎస్సై టి యాయాతి రాజు



**జనసముద్రంన్యూస్.ఆగస్టు 19 అశ్వరావుపేట**

గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే కమిటీ సభ్యులు మండపాలు కొరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక ఎస్సై టి యాయతి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ మండపాలు ఉత్సవ కమిటీ సభ్యులు తప్పకుండా పోలీసులు వారి నియమ నిబంధనలు పాటించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ క్రమంలో గణేష్ మండపాలు పూర్తి బాధ్యత నిర్వాహకులే చూసుకోవాలని ప్రతి మండపం దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్దేశించిన సమయానికే నిమజ్జనం పూర్తి చేయాలని అన్నారు. అంతేకాకుండా గణేష్ మండపాలు ఎమర్జెన్సీ వాహనాలకు రవాణా సౌకర్యానికి ఇబ్బందులు లేకుండా ఉండే లా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు మండడం ఏర్పాటు చేసే స్థలం అనుమతి సంబంధిత అధికారులు దగ్గర తీసుకోవాలని కోరారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పేర్లు ఫోన్ నెంబర్లు మండపల వద్ద లిస్టు ఏర్పాటు చేయాలని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలనుసారం మండపాల వద్ద రాత్రి 10 గంటల వరకే బైకులు వాడాలని తెలిపారు. డీజిల్ పెడితే చర్యలు తప్పవని అన్నారు మండపాలు వార్త 24 గంటలు వాలంటీర్లు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం పేకాట చేయడం కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం లాంటి కార్యక్రమాలు పూర్తిగా ఇది నిషేధించబడ్డాయన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా పోలీసు వారిని సంప్రదించమని కోరారు.



# చరిత్రకు సాక్ష్యంగా నిలిచేది ఛాయాచిత్రాలు

- లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి.వీరన్న.
- క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ దినోత్సవం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఆగస్టు 19

మహబూబాబాద్: పట్టణ పరిధిలో కాలగర్భంలో కలిసిపోయిన ఏ చరిత్రకైనా వాటికి సంబంధించిన ఛాయాచిత్రాలే సాక్ష్యంగా నిలుస్తాయని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి. వీరన్న అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక లయన్స్ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు.
కోట్ల అక్షరాలతో కూడిన కథనానికి కూడా ఒక్క ఫోటోతోనే పరిపూర్ణత చేకూరుతుందని చెప్పారు. లక్షలాది వ్యాఖ్యలకు ఒక ఫోటో ద్వారా ఆలోచనలను కలిగిస్తుంటుందన్నారు.
చిన్నప్పటితీపీ జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకునేందుకు ఛాయాచిత్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఫోటోగ్రఫీ సాహసోపేతమైన వృత్తి అని పేర్కొన్నారు. ఫోటో గ్రాఫర్స్ ను గుర్తించి వారిని గౌరవించడం క్లబ్ గర్వంగా భావిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ స్టాఫ్ ఫోటోగ్రాఫర్ జిల్లెలమూడి మురళీమోహన్, సీనియర్ ఫోటోగ్రాఫర్ చుక్కల పరమేశ్వర్ లను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్, మైక్రో క్యాబినెట్ సభ్యులు



అనుమాల వెంకటేశ్వర్లు, సీనియర్ క్లబ్ బాద్యులు రావుల రవిచందర్ రెడ్డి, బవిరిశెట్టి నాగేశ్వరరావు, డాక్టర్ చాపల రంజిత్ రెడ్డి, పమ్మి సనాతనా చారి, తదితరులు పాల్గొన్నారు .

# గంజాయిని అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఆగస్టు 19

మహబూబాబాద్ జిల్లా గంజాయిని అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించిన నెల్లికుదురు పోలీసులు స్వాధీన పరుచుకున్నవి ఒక కేజీ 400 గ్రాముల ఎండు గంజాయి స్వాధీన ప్రాపర్టీ విలువ అక్షరాల 70000 రూపాయలు పోలీసుల పనితీరును అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపీఎస్ 19 08 2025 తేదీ ఉదయం 6. 30 గంటలకు రామకృష్ణ క్రాస్ వద్ద పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనబడగా అతనిని చెక్ చేయగా అతని వద్ద 1.4 కేజీల ఎండు గంజాయి కలదు అతనిని విచారించగా ఇట్టి ఎండు గంజాయిని నెల్లికుదురు చుట్టుపక్కల గ్రామాలలోనీ వ్యక్తులకు చిన్నచిన్న ప్యాకెట్లగా 100 గ్రాముల చొప్పున అమ్ముటకు వెళ్తున్నాను అని ఒప్పుకున్నాడు, పోలీసు వారు అతని వివరాలు తెలుసుకొనగా కేలోత్ చందా ఏ కేలోత్ చందూలాల్ తండ్రి మాన్ సింగ్ వయసు 77 సంవత్సరాలు కులము లంబాడా,రేగుల గ్రామము ,కొడకండ్ల మండలం అని తెలిపి తన చిన్న కొడుకు కేలోత్ నవీన్ తండ్రి చందా రేగుల లము కలిసి రాజమండ్రి నుండి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి తక్కువ ధరకు కొని నెల్లికుదురు చుట్టుపక్కల గ్రామాలలోనీ వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్మటానికి వెళ్తుండగా నెల్లికుదురు పోలీసు వారు పట్టుకొనీ కేసు నమోదు చేసి ఈరోజు సదరు వ్యక్తిని జైలుకు తరలించడం అయినది.

**ఎస్పీ మాట్లాడుతూ**

జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన మహబూబాబాద్ జిల్లా పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు

# పాఠశాల భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )



ధర్మపురి నియోజకవర్గంలోని బుగ్గారం మండలంలో నక్క రాజు నూతన పాఠశాల భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.
మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి.
కార్యక్రమంలో బుగ్గారం మండల తాజా అండ్ మాజీ జడ్పీటీసీ సభ్యులు బాధినేని రాజేందర్ గారు బుగ్గారాం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ మాజీఎంపీపీరమేష్ బిజెపి నాయకులు కన్నం అంజయ్య మాజీ సర్పంచ్ ఆకుల రాజిరెడ్డి కాంగ్రెస్ నాయకులు నగునూరి నర్సగౌడ్. గ్రామ ప్రజలు తదితర నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా మంత్రి కొండ సురేఖ పుట్టినరోజు వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఆగస్టు 19

మహబూబాబాద్ పట్టణ పరిధిలో రాష్ట్ర దేవాదాయ, అటవీ, శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ అక్క పుట్టినరోజు పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో టీపీసీసీ ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసుకుని సంబరాలు చేసుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ నాయకులు షాకుల అజయ్, మెకానిక్ మధు, పి,అంకుష్, నరసింహ, వి, సాగర్ విజయ్, వీరేష్, మురుగన్ మణికంఠ, తదితరులు పాల్గొన్నారు..









Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram